## మహిళా సాధికారత, సఖి సేవలపై అవగాహన కల్పించాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 16 పేజీలు


2 లో..



# స్థానిక సంస్థల ఎన్నికలు మరింత జాప్యం

చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు

ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వే

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం

బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించనున్న బిల్లు

2 లో..

కరీంనగర్, ప్రభాతవార్త :ఈనెల 15న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేస్తారని ఇక ఎన్నికలకు సిద్ధం కావాలని వివిధ పార్టీల శ్రేణులు సమయతమవుతున్న తరుణంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ చల్లబడింది. కొద్దిరోజులుగా వివిధ పార్టీల నాయకులు గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు కాగానే స్థానిక సమరంలోకి దూకాలని సత్తా చాటాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చారు. అన్ని రకాలుగా స్థానిక సమరానికి సిద్ధమవుతున్న వివిధ పార్టీల నాయకులకు ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం ఉత్కంఠతకు ఫుల్ స్టాప్ పెట్టింది. ఓటర్ల జాబితాల, పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రకటించారు.ఎన్నికల సిబ్బందిని నియమించి శిక్షణ కూడా ఇచ్చారు.



# బర్డ్‌ఫ్లూ పై భయం వద్దు

జాగ్రత్తలు తీసుకుంటే దరిచేరదు

బర్డ్ ఫ్లూ అంటువ్యాధి కాదు

జిల్లాలో 22 లక్షల బైలర్ లేయర్ కోళ్లు

ఎండ తీవ్రకు వ్యాధి సంక్రమించదు

2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కోళ్లలో వచ్చే బర్డ్ ఫ్లూ వ్యాధి ఎండ తీవ్రకు నశించడం కాకుండా కోళ్ల ఫారాలలో జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి సంక్రమించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. బర్డ్ ఫ్లూ వ్యాధి మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలలో ఎక్కువగా వ్యాపించి అనేక కోళ్లు మృతి చెందుతూ ఉన్నాయి. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలతో కో ళ్ళు మృత్యువాత పడనట్టు సమాచారం. ఈ వైరస్ తెలంగాణలోకి ప్రవేశించకుండా ప్రభుత్వం మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ చెక్ పోస్టుల వద్ద గుడ్లతోని కోళ్లతోనే వచ్చే వాహనాలను అక్కడే ఆపేసి రిటర్న్ పంపిస్తున్నారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని అదనంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



16లో..



# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

ధర్మపురి, ప్రభాతవార్త : ధర్మపురి క్షేత్రంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చ్ 10 నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి స్థానిక టీటీడీ కళ్యాణ మంటపంలో గురువారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. 16లో..

# స్థానిక సంస్థల ఎన్నికలు మరింత జాప్యం

మొదటి పేజి తరువాయి..

ఇక ఎన్నికలు జరగటం ఖాయం అనుకున్న తరుణంలో మరో విడత కుల గణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయించడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కు చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ప్రకటించడంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం చల్లబడింది. మరో విడత రాష్ట్రంలో కుల గణన సర్వే ఈనెల 16 నుంచి 28 వరకు చేయనున్నారు. సర్వేలో పాల్గొనని వారు జరగనున్న సర్వేలో పూర్తి సమాచారాన్ని అందజేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు గాను చట్టబద్ధత చేయాలని ప్రభుత్వం భావించటంతో స్థానిక సమరానికి బ్రేక్ పడింది. జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఆ తర్వాత పార్లమెంటులో బిల్లు ఆమోదం కావాల్సి ఉంది. ఈ క్రమంలో కొంత సమయం పట్టే అవకాశం ఉండడంతో స్థానిక ఎన్నికలు మే లేదా జూన్ మాసాల్లో జరగవచ్చని భావిస్తున్నారు. ఎన్నికల ముందు బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలుపుకునేందుకే రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేస్తుంది. గత పాలకులు బీసీలను మోసం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ మాత్రం బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకునేందుకు సర్వశక్తుల ప్రయత్నం చేస్తుంది. రాష్ట్ర జనాభాలో 56.33 బీసీలు ఉన్న నేపథ్యంలో వారిని విస్మరించవద్దని ప్రభుత్వము భావిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రభావము ఉంటుంది అనేది చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సమరంలోకి దూకుదామని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలకే పరిమితం చేయకుండా విద్య ఉద్యోగ పరంగా కూడా రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టబద్ధత కల్పించేలా కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ మేరకు కేంద్రంపై ఒత్తిడి తేనుంది. రిజర్వేషన్ల చట్టబద్ధతకు అసెంబ్లీలో బిల్లును ఆమోదించి తమిళనాడు రాష్ట్ర తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో ఈ అంశాన్ని పొందుపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో జరిగిన చర్చల అనంతరము అభిప్రాయాలను సేకరించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించారు. ఓబీసీల కలను కూడా నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతుండడంతో కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు రావలసిన నిధులు ఆగిపోయాయి. ఎన్నికల నిర్వహణలో ఆలస్యం అవుతున్న కొద్దీ మరింత భారం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం భారం పడిన పర్వాలేదు కానీ బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకునేందుకు చర్యలు తీసుకుంటుంది. సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే మరోసారి చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో బీసీ నాయకులు స్వాగతిస్తున్నారు. ప్రభుత్వము బీసీల పక్షాన ఉండటము హర్షించదగ్గ విషయం అంటున్నారు. ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగే కులగనన సర్వే మూడు పద్ధతుల్లో వివరాలను నమోదు చేయనున్నారు. టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చు. మండల కార్యాలయాల్లో ప్రజా పాలన అధికారుల వద్ద ఆన్లైన్లో కుటుంబ వివరాల నమోదుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్తే అధికారులు ఇళ్లకు వెళ్లి వివరాలు నమోదు చేస్తారు. వివరాలు ఇవ్వని వారికి మరో విడత కుల గణన సర్వే ఎంతగానో ఉపయోగపడుతుంది. కాగా డెడికేటెడ్ కమిషన్ సైతం నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వము రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకొని ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వాలి. ఈ నేపథ్యంలో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కానుంది. ప్రస్తుతము పరిస్థితులను గమనిస్తే వార్షిక పరీక్షల సీజన్ నడుస్తుంది. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 5 నుండి ఇంటర్ థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మరోవైపు పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ జరుగుతుంది. మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు పూర్తయ్యేసరికి ఏప్రిల్ మొదటి వారం అవుతుంది. ఆ తర్వాత మిగిలిన తరగతుల విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఉపాధ్యాయులంతా పరీక్షల నిర్వహణలో బిజీగా ఉంటారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించటము కొంతమేరకు ఇబ్బందిగానే ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మే జూన్ మాసాల్లో ఎన్నికలు నిర్వహించడమే సమంజసమని అంటున్నారు. ఇక కొత్త పాలకవర్గాలు కొలువుతీరేవరకు ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది.

# బర్డ్ ఫ్లూ పై భయం వద్దు

మొదటి పేజి తరువాయి..

కాగా జగిత్యాల జిల్లాలో జగిత్యాల ,కోరుట్ల, మెట్పల్లి ,రాయికల్ ,ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి కాగా జగిత్యాల జిల్లాలో పౌల్ట్రీ ఫారాలు ఎక్కువగానే ఉన్నాయి అందులో ఇబ్రహీంపట్నం మల్లాపూర్ కోరుట్ల మెట్టుపల్లి ప్రాంతాలలో బాయిలర్ లేయర్ కోళ్ల ఫారాలు ఎక్కువగా ఉన్నాయి. కాలా జగిత్యాల జిల్లాలో బాయిలర్ కోళ్లు 7.20 లక్షల ఉండాలా లేయర్ కోళ్లు 14.18 లక్షలు ఉన్నాయి. కాగా గత నెల రోజుల క్రితం యశ్వంతరావు పేట ధర్మపురి ప్రాంతాలలో నాటు కోళ్లు ఎండ వేడి తట్టుకోలేక మృతి చెందినట్లు సమాచారం. అంతేకాకుండా ఒక వారం రోజుల క్రితం ఇబ్రహీంపట్నం మండలం కమిటీ కొండాపూర్ వర్షకొండ గ్రామాల మధ్య ఎండ వేడి తట్టుకోలేక వందల సంఖ్యలో కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. కాగా బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు కోళ్లలో ముక్కునుండి నీళ్లు కారడం, కోడి నీరసంగా ఉండడం మొదట లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి వలన మనసులకు ఎలాంటి ప్రమాదం జరగదు. ఎండాకాలం సమీపిస్తున్న అందున ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో బర్డ్ ఫ్లూ వ్యాధి సంక్రమించే అవకాశాలు ఉండవు అధిక ఉష్ణోగ్రతకు వ్యాధి వ్యాప్తి చెందదు. కోళ్ల ఫారాల పనిచేసే వ్యక్తులు శుభ్రంగా ఉండడంతో పాటు షెడ్లలోకి ఇతర వ్యక్తులను వెళ్ళనీయకుండా చూస్తూ వారాలలో పని చేసే వ్యక్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఉంటూ పారాల వద్దనే జాగ్రత్తలు తీసుకుంటే బర్డ్ ఫ్లూ వైరస్ దరిచేరదు. అనుకోని కారణాలవల్ల కోళ్లు మృతి చెందుతే అకోళ్లను పెద్ద గోతి తవ్వి సున్నం వేసి అందులో పాతి పెట్టాల్సి ఉంటది.

బర్డ్ ఫ్లూ వ్యాధి అంటూ వ్యాధి కాదు కొంగులు గద్దలు పక్షులు ఎలుకలు వల్ల వైరస్ కోళ్లలోకి ఏదో రకంగా ప్రవేశించి వ్యాప్తి చెందుతుంది.. బర్డ్ ఫ్లూ వ్యాధి రాకుండా కోళ్ల ఫారాలను ప్రతిరోజు సనైజర్ చేయాలని చెత్త లేకుండా శుభ్రంగా ఉంచితే వ్యాధి దరిచేదరదు. ఒకవేళ బర్డ్వాలు వ్యాధి సోకిన కోడి ఆహారం తీసుకోదు బరువు తగ్గడం గుడ్ల ఉత్పత్తి పడిపోవడం శ్వాస తీసుకోవడం ఇబ్బంది పడడం కోడి ముక్కు నుండి కళ్ళ నుండి నీరు కారడం వ్యాధి సోకిన ఒకటి రెండు రోజులలోనే కోళ్ల ఫారం లోని అన్ని కోళ్లు మృత్యువాత చెందుతాయి కోళ్ల ఫారాలలో అనుకోకుండా కోళ్లు మృతి చెందుతే వ్యాధి లక్షణాలు నిర్ధారణకై పశు వైద్య అధికారులు శాంపుల్ సేకరించి భూపాల్ లో ఉన్న పరీక్షా కేంద్రానికి పంపితే కొద్ది రోజుల తర్వాత బర్డ్ ఫ్లూ అవునా కాదా అనేది నిర్ధారణ అవుతుంది.

బర్డ్ ఫ్లూ వ్యాధి పై పలు జాగ్రత్తలు తీసుకునే విధంగా గత పది రోజుల క్రితమే జిల్లా పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో కోళ్ల ఫారాల నిర్వాహకులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు జాగ్రత్తలు తెలపడం జరిగింది.

### జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ లక్షణాలు లేవు
### జాగ్రత్తలు తీసుకుంటే వైరస్ సంక్రమించదు
### ఎస్ ఎల్ మనోహర్
### పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి జగిత్యాల జిల్లా,



బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లలో వస్తుందని ఇతర రాష్ట్రాలు, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్లో వైరస్ కొద్దిగా వ్యాప్తి చెందిందని జగిత్యాల జిల్లాలో వైరస్ ఇప్పటికీ లేదని, ప్రభుత్వ ఆదేశాలతో ఇతర ప్రాంతాల నుండి వచ్చే కోళ్ళతో ,గుడ్లతో వచ్చే వాహనాలను లోనికి రానివ్వడం లేదని కోళ్ల ఫారాల నిర్వహణతో సమావేశం ఏర్పాటు చేశామని కోళ్లకు ఈ వైరస్ ఎలా వ్యాపి చెందుతుంది వాటి లక్షణాలు జాగ్రత్తలు తదితర విషయాలు తెలపడం జరిగిందని పేర్కొన్నారు అలాగే బర్డ్ ఫ్లూ వ్యాధి అధిక ఉష్ణోగ్రతను తట్టుకో దని వచ్చే ఎండాకాలం సందర్భంగా వ్యాధి సంక్రమించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. కోళ్ల ఫారాలలో పనిచేసే వ్యక్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లి కోళ్ల ఫారాల లోపలికి వెళ్ళవద్దని ఇతర వ్యక్తులు ఎవరైనా వస్తే కోళ్ల ఫారాలలోకి వెళ్ళనివ్వవద్దని పలు జాగ్రత్తలు తీసుకుంటే ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి సంక్రమించదని ఒకవేళ షెడ్డులో ఒక కోడికి వ్యాధి సంక్రమిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని లేదా గోతి తవ్వి పాతి సున్నం వేసి పాతిపెట్టాలని పేర్కొన్నారు . లేదా ఉన్న కోళ్ళు మృత్యువాత చెందుతాయని పేర్కొన్నారు. ఇప్పటికీ జిల్లాలో వ్యాధి లక్షణాలు ఎక్కడ లేవని వ్యాధితో కోళ్లు ఎక్కడ మృతి చెందలేదని పేర్కొన్నారు కోళ్ల ఫారాల నిర్వాహకులు రైతులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనలు పాటించడంతోపాటు కోళ్ల ఫారాలను శుభ్రంగా ఉంచుకోవాలని పనిచేసే వ్యక్తులు అనేక జాగ్రత్తలు పాటించాలని బర్డ్ బ్లూ వ్యాధి తో మనసులకు ఎలాంటి నష్టం ఉండదని ,వ్యాధి సంక్రమించకుండా పారాల నిర్వాహకులు చెప్పిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటే కోళ్లకు వ్యాధి సంక్రమించనీ పేర్కొన్నారు.



# హనుమాన్ దేవస్థాన కమిటీ చైర్మన్‌కు ప్రమాదంలో గాయాలు..

పరామర్శించిన ప్రణవ్...



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్ రెండు రోజుల క్రితం తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ గురువారం శంకర్ ఇంటికి వెళ్లి అయనను పరామర్శించి, ఆయన ఆరోగ్య, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రణవ్ బాబు ఆశభావం వ్యక్తం చేసారు. ఎవరైన వాహనాలు నడుపుతున్నప్పుడు అతివేగంగా వెళ్లడం, నియమ నిబంధనలు పాటించకపోవడం, ఇరువైపుల దృష్టి సారించి యూ టర్న్ వద్ద వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని, వాహనం నడిపినప్పుడు శాంతియుతంగా ప్రత్యేక దృష్టితో స్థితిమతంగా ఉండి వాహనాన్ని నడపాలని ప్రణవ్ బాబు గుర్తు చేసారు. వాహనం నడుపుకుంటూ సెల్‌ఫోన్‌లో మాట్లాడడం సరైన పద్దతి కాదన్నారు. అవసరమనుకుంటే.. అత్యవసరం అనుకుంటే వాహనాన్ని పక్కకు ఆపుకుని సెల్‌ఫోన్ మాట్లాడాలని ప్రణవ్ బాబు సూచించారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు ఆలయ కమిటీ చైర్మన్ శంకర్‌కు ఉండడం వల్లనే ప్రమాదం నుండి తన ప్రాణాలను కాపాడుకున్నాడని, ఆ స్వామి సేవలో మరింత శంకర్ కొలోకుని ముందుకు వెళ్తాడన్న అశాభావాన్ని ప్రణవ్ బాబు వ్యక్తం చేసారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనయర్ నాయకులు సొల్లు బాబు, రమేష్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రహ్మోత్సవాలు శ్రీలక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో ఘనంగా లక్షతులసీ అర్చన,మాతలచే కుంకుమార్చన

కన్నుల పండుగగా తులసార్చన

అధిక సంఖ్యలో కుంకుమార్చన లో పాల్గొన్న మహిళలు

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణంలోని పూరానిపేట శ్రీఅంజనేయా శివ పంచయత్ లక్ష్మి నరసింహా స్వామి వారి ఆలయంలో ఘనంగా కన్నుల విందుగా భక్తుల నడుమ అంగ రంగ వైభవంగా లక్ష తులసి అర్చన చేశారు తులసి దళాలతో అర్చన చేసిన తదుపరి విచ్చేసినటువంటి మహిళలచే శ్రీచక్రంకు కుంకుమార్చన చేశారు ఈ కార్యక్రమాలన్ని ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహా స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్రచార్యుల ఆధ్వర్యంలో జరిపారు కుంకుమ పూజలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పూజల అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమాలకు హాజరైన వారందరికీ ఆలయ కమిటీ, ఆలయ సేవకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఓటు మాకే వేయాలని అభ్యర్థించిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మద్దతుగా వారితో కలిసి జగిత్యాల పట్టణంలో గురువారం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత 1వ నెంబర్ పై ఓటు వేసి గెలిపించాల్సింది అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు ఇట్నేని రమేష్, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, జగిత్యాల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జగిత్యాల్ టౌన్ ఇంచార్జ్ మ్యాదరి అశోక్ వీరితో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల బరిలో జనసేన

నేరేడుచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని హుజుర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ సరికొప్పులనాగేశ్వరావు అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్లలో ఎన్నికల కమిషన్ జనసేన పార్టీకి ఎన్నికలలో శాశ్వత గుర్తు గా గ్లాస్ గుర్తును కేటాయించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్ పి టిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 21 స్థానాల్లో గెలుపొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చేపడుతున్న అభివృద్ధి పనులను తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కూడా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు, గతంలో జరిగిన ఎన్నికల్లో



జనసేన పార్టీ పోటీ చేసి ప్రజాభిమానం పొంది సాధించిన ఓట్ల శాతాన్ని పరిశీలించి గ్లాస్ గుర్తును కేటాయించడం పట్ల ఆయన ఎన్నికల కమిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ గుర్తు కేటాయించడం పట్ల ఓట్ల శాతం పెరిగి మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు, రాష్ట్రంలో భవిష్యత్తులో జరిగే శాసనసభ ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో జనసేన పార్టీ ప్రవేశిస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శివ సాయి, గోవర్ధన్, కొమర్రాజు శీను, కీసర నరేష్, పి ల్లుట్ల రమేష్, సాయి చరణ్, చందు, మల్లయ్య, రామ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని ఫణిగిరి గట్టుపై స్వయం వ్యక్తంగా వెలసిన సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం తెల్లవా రుజామున అర్చకులు అశేష భక్తుల నడుమ అంగరంగ వైభ వంగా నిర్వహించారు. మేళ తాళాల తో స్వామి వారిని గట్టుపై నుంచి కళ్యాణ వేదికకు భక్తులు పల్లకి మీద తీసుకొచ్చా రు. ముందుగా 108 దివిటీ లతో ఎదుర్కోలు ఉత్స వం నిర్వహిం చారు. స్వామివారి వైపు అర్చ కులు మురళి కృష్ణమాచార్యు లు, అమ్మవారి వైపు యాగ్నీకు లు వేదాంతం మోహన కృష్ణమా చార్యులు ఎదురుకోలు ఉత్స వాన్ని చలోక్తులతో ఆద్యంతం వైభవంగా నిర్వహించారు. కార్య నిర్వ హణాధికారి గుజ్జుల కొండా రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు స్వామి వారికి సమర్పించారు. తెల్లవారుజా మున బ్రాహ్మి ముహూర్తంలో స్వామివారికి అమ్మవార్లకు జీలకర ను అర్చక స్వాములు అలంకరించారు. మొదట విశ్వక్సే నారాధన, వాసుదేవ పుణ్యా హవాచనం చేసి కంకణ ధారణను అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. పాద ప్రక్షాళన చేసి అమ్మవారి మెడలో మంగళ సూత్రాన్ని అలంకరింప జేశారు. అలాగే ఈ బ్రహ్మో త్స వాల్లో భాగంగా గుట్ట దిగువన ఉన్న కళావేదికపై రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ అత్యంతం ఉరుతలూగించింది. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ



సీతారామ చంద్ర స్వామి అన్న దాన కమిటీ వారిచే భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు. గట్టు వద్ద స్టేజిపై అన్నమయ్య భజన మండలి గీతా గోవిందం భజన మండలీ ల వారిచే భజన కార్యక్రమం ఆద్యం తం రసరమ్యం గా కొనసాగింది. ముఖ్యంగా రామా విడువను నిన్ను.... మనసారా హరి భజన చేయరా... కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళ్యాణోత్స వం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గుట్టపై మంచినీటి సౌకర్యం, ప్రధమ చికిత్స కేంద్రం తోపాటు ప్రసాద వితరణ గావిం చారు .కార్యక్రమం లో పట్టణ ప్రముఖులు భక్తులు, స్టాన అర్చ కులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు

## ..స్పెషల్ డ్రైవ్ తో 71 కు చేరిన కేసుల నమోదుఅక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్నరైలు

భువనగిరి ,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో రాచకొండ పోలీసులు మరోసారి పిడికిలి బిగించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో రెండో రోజు లుగా కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని 71 కేసులను నమోదు చేశారు ఎల్బీనగర్ జోన్ - 26 కేసులు, మల్కాజిగిరి జోన్ - 23 కేసులు, యాదాద్రి భువనగిరి జోన్ - 10 కేసులు, మహేశ్వరం జోన్ 12 కేసులను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు నమోదు చేశారు. నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు



చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షల 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు, 5 టిప్పర్లు, ఒక మినీ వ్యాన్ ,8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు(ఐపీఎస్) మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# కేంద్రాలపై అఖిలపక్ష సమావేశం

త్రిపురారం. ప్రభాతవార్త:

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కొరకు మండలంలోని 12 ఎంపీటీసీల పరిధిలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కు న్ రెడ్డి విజయ కుమారి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12 ఎంపీటీసీల పరిధిలోని 66 పోలింగ్ కేంద్రాలను ప్రాథమికంగా గుర్తించామని, వాటిపై అభ్యంతరాలు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు 700 ఓటర్ల కు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, రామచంద్రయ్య,చిలుముల శ్రీను, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, కార్యాలయ పర్యవేక్షకులు అ లుగుపల్లి దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ తదితరులున్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యు డైస్ ప్రొఫైల్ ను తక్షణమే అప్డేట్ చేయాలి

భువనగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



యు డైస్ ప్రొఫైల్ ను తక్షణమే అప్డేట్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ మండల విద్యా శాఖ అధికారులను ఆదేశించారు . గురువారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ గ కోఆర్డినేటర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో విద్య కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ యుడైస్ లోని ప్రొఫైల్ వెంటనే అప్డేట్ చేయాలని, అపార్ కార్డుల పని వేగవంతం చేయాలని, బేస్ లైన్, మిడ్లైన్ టెస్ట్ వివరాలను 100 శాతం అప్డేట్ చేయాలని, ఏ ఏ పీ సి ల ద్వారా పూర్తి అయిన పనులను మొబైల్ యాప్ నందు నమోదు చేయాలన్నా రు. ఎంఈఓ లు అందరూ పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించి భౌతిక వనరులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని తెలిపినారు. రాబోవు 10వ తరగతి పరీక్షలు విషయమై ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సూచనలు చేశారు. ఈ సమావేశంలో కార్యాలయ సహాయ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి డి పాండు, ఎ సి జి ఈ రఘురాం రెడ్డి, ఏ ఎం ఓ శ్రీనివాసులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ ,మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పౌరులు బాధ్యతాయుతంగా ఉండాలి

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పౌరులు బాధ్యతాయుతంగా ఉండి సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంతో పాటు అన్ని విధాలుగా పోలీసులకు సహకరించడానికి ముందుకు రావాలని అన్నారు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తందూరి చాయ్ హోటల్ నిర్వాహకులు తమ స్టాలు వద్ద ఒక వినియోగదారుడు సెల్‌ఫోన్‌ను మరచిపోగా దానికి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకు అందించారు.దనిపై ఎస్సై ఆయనను అభినందించి ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.సెల్ ఫోన్ ఎవరిదో వారికి అందజేస్తామని తెలిపారు.



## నలంద హైస్కూల్లో సైన్స్ ఫేర్ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల నలంద హైస్కూల్లో గురువారం సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించి, విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల నివేదికలను ప్రదర్శన బోర్డులను తిలకించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా వారి ప్రతిభను కనబరచడం జరిగిందని ఇలాంటి సైన్స్ ఫెయిర్ ల వల్ల విద్యార్థులను సృజనాత్మకతను బయటకు తీయవచ్చునని తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన విషయం పరిశోధన సమయంలో విద్యార్థులు కృషి చేసిన అంశాలను కలిగి ఉంటుంది ఇది పరిశోధనల పనుల పరిధిని ఒక ప్రయోగంలో జరిగిన సంఘటన వివరాలను చూపుతోందన్నారు. ఇంత చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన నలంద పాఠశాల యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల పట్టణ శివారు ప్రాంతాల్లోని పాలిటెక్నిక్ కళాశాల, వెటర్నరీ కళాశాల ఉండడం కోరుట్ల పట్టణానికి తలమానికమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, ప్రాథమిక సహకార చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు శీలం వేణుగోపాల్, ఎంబేరి నాగభూషణం, కరుణాకర్ రావు సైదు గంగాధర్, సోగ్రాబి, ఎడ్ల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా, చిట్యాల లక్ష్మీనారాయణ, తెడ్డు విజయ్, రాజు, తునికి సాయి, ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, నలంద పాఠశాల నిర్వాహకులు నాగేంద్ర కుమార్ పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రైతు మనోహర్

పరకాల ఫిబ్రవరి 13, (ప్రభాత వార్త )

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రైతు మనోహర్ జీవితం నేటికీ ఆదర్శం అని, ఆయన ఆశయ స్ఫూర్తి కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరకాలలోని సిపిఎం నేత రైతు మనోహర్ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం, స్థూపానికి ఆయన సతీమణి, కుమారులు, రైతు శ్రీరామ్, రమేష్, అజయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ. ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడడంలో మనోహర్ కృషి ఎనలేనిదని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందించే గుణం ఆయనదని, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మనోహర్ ఆశయ స్ఫూర్తితో నేటి యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జీవనంలో ఆదర్శం మరణంలో ఆదర్శంగా నిలిచిన మనోహర్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకున్నా ఆయన కోరుకున్న నవ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు వ్యాపారమైన నేటి రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండా కోసం పాటుపడిన రైతు మనోహర్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడమే మనోహర్ కు నిజమైన నివాళి అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్స్, కంపాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ లు దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ, ప్రజా సంఘాల నాయకులు బి.సంపత్, ఆదం, కృష్ణంరాజు, సర్వేశం పాల్గొన్నారు.

## చికెన్ తినోచ్చట... విధేయంగా! కోళ్లకు వేరే వ్యాధియేనట !

(పరకాల ప్రభాత వార్త )

చికెన్ నిర్భయంగా తినొచ్చు నని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. గతంలో వచ్చిన బర్డ్ ఫ్లూ లాంటి వ్యాధితో నష్టపోయిన పౌల్ట్రీ ఫాం నిర్వాహకులకు కాస్త ఊరట కల్పించినట్లయింది. ప్రస్తుతం కొనసాగుతున్న కోళ్ల వరస మరణాలు నిర్వాహకుల కు అపార నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇతర వ్యాధులు, కారణాలవల్ల వృత్తివత పడుతున్న కోళ్లను రక్షించుకోవడానికి ఆయా కోళ్ల ఫారాల వద్ద నివారణ చర్యలు చేపట్టాలని అధికారులు సూచనలు, ఆదేశాలు జారీ చేశారని సమాచారం. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా సరిహద్దు చెంత రహదారులపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేపట్టింది. కొత్త రకం వైరస్ కలిగిన కోళ్లను ఈ ప్రాంతానికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. దాంతో పరకాల ప్రాంత ప్రజలు కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. అసలే మినీ మేడారం జాతర సీజన్ కావడంతో మొక్కుబడులు తీర్చుకోవడానికి ఖికోడిఖి ముఖ్య అవసరం. భయాందోళనల్లో ఉన్న భక్తజనం నిర్భయంగా కోళ్లను కొనే పరిస్థితి వచ్చింది. మేడారంలోని సమ్మక్క సారక్క దేవతల చెంతకు వెళ్ళని వారు తమ తమ ఇండ్ల వద్దనే ఆ దేవతలకు కోడి, కొబ్బరికాయ సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇతరులు తగ్గడంతో సామాన్యులు సైతం కోళ్ల కొనుగోలు పట్ల ఆసక్తి చెబుతున్నారు. అత్యధికంగా రూ. 220 ఉన్న చికెన్ ధర రూ. 150కు తగ్గిందని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇది మంచి తరుణమే!

## గ్రీన్ ఫీల్డ్ హైవే కి డిజిటల్ మార్కింగ్..!

### డిజిటల్ మార్కింగ్ తో భూ నిర్వాసితులు ఆందోళన..!!

శాయంపేట,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

గ్రీన్ ఫీల్డ్ హైవే కి శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో డిజిటల్ మార్కింగ్ చేశారు. గట్లకానిపర్తి గ్రామం మీదుగా సుమారు 2.8 కిలో మీటర్ల రోడ్డు వేడుల్పుని గుర్తించి మార్కింగ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే



కి మార్కు చేస్తుండగా, మేము పంటలు పండించుకునే భూమి, భూమి కోల్పోతున్నందున బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మాకు న్యాయం చేసే వరకు మార్కింగ్ చేయవద్దని, రైతులు అధికారులతో అన్నారు. దీంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది.శాయంపేట సీఐ రంజిత్ రావు, శాయంపేట ఎస్సై పరమేష్ జోక్యం చేసుకొని, పరకాల ఏసీపీ సతీష్ బాబు సలహా మేరకు రైతులను శాంతింపజేసి నష్టపోకుండా సంబంధిత అధికారతో మాట్లాడి పంట నష్ట పరిహారం ప్రభుత్వం నుండి ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనని విరమించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఏఆర్ఐ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## JEE మెయిన్స్ ఫలితాల్లో ఆదర్శ స్కూల్ విద్యార్థుల ప్రతిభ!

ప్రభాతవార్త హన్మకొండ ఫిబ్రవరి 13 :

రినిని మెయిన్స్ 2025 మొదటి విడత ఫలితాల్లో ఆదర్శ హై స్కూల్ ఎక్సైజ్ కాలనీ, హనుమకొండ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని డైరెక్టర్లు ఆర్. నాగేశ్వరావు, నరసింహారావు శ్రీపాల్ లు తెలిపారు. ఎం రాజా వర్షిత్ రెడ్డి 99.81, కే.హాసిని 99.30, ఏ.సాయి అశ్విక 99.57, ఎన్ సాయి చార్మిల 98.75 పర్సంటేలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాల అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## ఘనంగా మేరమ్మె యాడి, సంతు సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

భీమారం, ప్రభాతవార్త



మండలంలోని రాజలింగంపేట, రత్నాల పల్లె గ్రామాల బంజారా ప్రజలు ఘనంగా మెరా మాయాడి సంతు సేవలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి గురువారం ఘనంగా భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క దేవాలయం రాజలింగంపేట గ్రామంలో నిర్మించుకోవడం ఎంతో సంబరంగా, గర్వకారకంగా ఉందన్నారు. బంజారా దేవతలు ఎంతో మహిమలు గల వారిని తెలిపారు. గ్రామంలోని బంజారా ప్రజలు అందరూ హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారాలు గుగులోతు పెద్ద గంగారాం, లక్ష్మీరాజం, అమృత లాల్, సీతారాం, మోతిలాల్,రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించడమే నిజమైన దేశభక్తి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సీపీఐ ప్రాంగణంలో "భారత రాజ్యాంగం నేటి సమస్యలు" అంశంపై సమావేశం జరిగింది. జమాతే ఇస్లామీ ఇండ్ జిల్లా ప్రెసిడెంట్ ఇలియాస్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మసుద్ అలీ, గోపం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ కోరుట్ల నాయకులు కొండబత్తిని శ్రీహరి, పిట్టల నారాయణ ముదిరాజ్, "నేటి ఉదయం" ఎడిటర్ బలిజ రాజారెడ్డి, జర్నలిస్ట్ మామిడి రాజు, గన్నారపు శంకర్, సత్యనారాయణ, అడ్వకేట్ ప్రేమసాగర్, ముంబై నాయకులు సూరం బాబురావు, నిమ్మ ముత్యాలరావు, మూలనివాసి మాలజీ, చెన్న విశ్వనాథం, పెద్ద దేవయ్యలు పాల్గొని మాట్లాడుతూ వర్తమానంలో దేశ ప్రజల రాజ్యాంగ హక్కులు అధికారాలు అరించబడుతున్నాయని, ప్రశ్నించే గొంతుకలు అణచివేయ బడుతున్నాయన్నారు. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌరుల రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణీయ మతోన్మాదం దేశ పౌరుల్ని విడదీసి హత్యకాండలు సాగుతున్నాయని, ప్రజల పక్షాన నిటారుగా నిలబడి రాజ్యాంగాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి యని వక్తలు అన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని శ్రీభ్రమరాంబ సమేత సిద్దేశ్వరాలయం ఆవరణలో గురువారం అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా జరిగాయి. పూజారులు భువనేశ్వర్, సంతోష్, బిక్షమయశాస్త్రి, సాయిశాస్త్రి, శివకుమార్‌ల ఆధ్వర్యంలో ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి దంపతులు వేడుకల్లో ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఇందుకోసం భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా హనుమాన్ విగ్రహాన్ని పంచామృతాలతో అభిషేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల మధ్య పూజారులు విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు.

# అగ్ని ప్రమాదం లో అగ్నికి ఆహుతి అయినా ఆవు దూడ

## పరామర్శించిన ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి

*జగిత్యాల రూరల్ ప్రభాత వా ర్త*

జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ నివాసులైన ఆదే మోహన్ అదే రాజేందర్ అరె రాజిరెడ్డి బత్తిని ముత్తయ్య పశుగ్రాసం పశువుల కొట్టం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించడంతో స్థానికులు



గమనించి ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించారు ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే లోపే పశువుల కొట్టం పూర్తిగా దగ్ధమైనది అదే మోహన్ కు చెందిన ఆవు దూడకు మంటలు వ్యాపించడంతో మరణించడం జరిగింది అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని వారిని పరామర్శించి అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారికి తగిన పరిహారం పై అధికారులకు పలు సూచనలు ఇచ్చి వారిని పరామర్శించడం జరిగింది వారి వెంట జాబితాపూర్ నాయకులు మరియు వివిధ హోదాలో ఉన్న మండల నాయకులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాలలో పేరెంట్స్ కి కాంపిటీషన్ టెస్ట్

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త...*

జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో




పేరెంట్స్ కి ఫిబ్రవరి 10 న జీకే చెస్, లెవల్ 1 కాంపిటీషన్ నిర్వహించారు. అందులో 100 మందికి పైగా పాల్గొన్నారు అందులో ఎంపికైన 46 మందికి గురువారం జీకే లెవల్ 2 కాంపిటీషన్ కండక్ట్ చేయడం జరిగింది. అందులో కింగ్స్ గ్రూపు పేరెంట్స్ మొదటి స్థానంలో నిలిచారు. వారికి శ్రీ చైతన్య చైతన్య పాఠశాల ఏజీఎం ఎమ్ రాజు , ప్రిన్సిపల్ సచిన్, కోఆర్డినేటర్ మమత, ప్రైమరీ ఇన్చార్జి స్వాతి అభినందనలు తెలిపారు. ఈ కాంపిటీషన్ లో పేరెంట్స్ కి ట్రైనింగ్ ఇచ్చిన పూజ, శ్వేత ,సాయి చందన కు అభినందనలు తెలిపారు

# సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం.

## 36 మంది విశిష్ట వయోధిక మహిళలకు సన్మానాలు.

*జగిత్యాల టౌన్ప్రవత వార్త:*

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కందునూరి అనసూర్య, దేవేంద్రమ్మ, బూలక్ష్మి, బోబ్బాటి కరుణ, ఏ. విజయ లక్ష్మి, సంధ్య, అనసూయ, హేమలత,, ప్రభావతి, తదితర 36 మంది విశిష్ట వయోధిక మహిళలను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా పట్టు శాలువాలతో, మెమోంటో లతో సన్మానించారు. మహిళల హక్కులు, భాద్యతలు అంశంపై ,వయో వృద్ధుల సంరక్షణ చట్టం పై హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లంవిజయ్, పి.సి. హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి. ఆశోక్ రావ్, కె. సత్యనారాయణ, నాయకులు దిండిగాల విట్టల్, ,గడ్డం మారుతి, కుంటాల కిషన్, కొక్కుల నారాయణ, వేముల దేవం జం,, ఉప్పుగళ్ల మురళీధర్, దేవేందర్ రావు, ఎం.డి. యూసూఫ్, ఎక్బాల్, కొండాపూర్ యాకూబ్ హుస్సేన్, దేవేందర్ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,, మహిళా ప్రతినిధులు కరుణ, బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా వాడకంలో పలు సూచనలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం లో రైతు సోదరులకు సీజన్ కు సంబంధించిన యూరియా వాడకంలో వరిలో నిర్దేశించిన మోతాదు రెండు బ్యాగులు కాగా రైతులు నాలుగు బస్తాలు వాడుతున్నట్లు మొక్కజొన్నలో రెండు బస్తాల గాను దాదాపుగా 9 నుండి 12 బస్తాల యూనియన్ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధిక మొత్తంలో యూరియా వాడినట్లయితే పంటలో చీడపీడల గురి అయ్యి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ప్రస్తుత యాసంగి సీజన్లో నల్గొండ భువనగిరి జిల్లాలలో రైతులు అధిక మోతాదులో యూరియా వాడకం వలన పొట్ట దశకు వచ్చి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేక చీడపీడ బారిన పడిందని తెలిపారు ప్రస్తుత సీజన్లో 38వేల ఎం టి ఎస్ అవసరం కాగా 33,002 ఎంటి ల యూరియా సరఫరా జరిగిందని మిగతా 5,80 యూరియా రెండు రోజులలో విడుద లవారీగా సరఫరా జరుగుతుందని ప్రస్తుతం ప్రైవేటు దుకాణాలలో 1125 ఎం.టి.ఎస్ సొసైటీలో 700 ఎంటిఎస్ అందుబాటులో ఉందని తెలిపారు రైతులు సోదరులు యూరియా మోతాదులో నిర్దేశించిన పద్ధతు లను వాడాలని జగిత్యాల వ్యవసాయ అధికారి రామ్ చందర్ రైతులకు విజ్ఞప్తి చేశారు

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ తేదీని మార్చండిఎస్టియు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ఫిబ్రవరి 27న జరగబోయే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ తేదీని మార్చాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికల కమిషన్ ను కోరింది. దేశవ్యాప్తంగా ఉన్న హిందువులకు అత్యంత ప్రాముఖ్యమైన పండుగ ఫిబ్రవరి 26 న శివరాత్రి కావడం, పోలింగ్ అధికారులు, సిబ్బంది, అలాగే ఓటర్లు గా ఉన్న ఉపాధ్యాయులు, పట్టభద్రులు అధిక సంఖ్యలో ఉపవాస దీక్ష లో రాత్రంతా జాగరణ చేసి మరుసటి ఉదయమే ఉపవాస దీక్ష విరమణ ను దృష్టిలో ఉంచుకొని 27 న జరగనున్న పోలింగ్ తేదీని మార్చాలని ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ ఒక ప్రకటనలో కోరారు.



# మృతురాలికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణ వాణి నగర్ (రామాజీపేట్) కి చెందిన రిటైర్డ్ టీచర్ ఎన్ మదన్ మోహన్ రావు సతీమణి నీరజ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహం వాణి నగర్ లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్



# జగిత్యాల వార్త



# ఘనంగా శ్రీ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి పర్వేట్ ఉత్సవం ..

## వేటకు వెళ్లిన ఉగ్ర నరసింహుడు..

*ప్రభాతవార్త బీర్పూర్.*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రోజు స్వామివారి పర్వేట్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో పర్వేట్ ఉత్సవం స్వామి వారి వేటకు వెళ్లడం వేట కార్యక్రమం నిర్వహించడం అత్యంత వైభవంగా నిర్వహించడం



ఆనవాయితీగా వస్తుంది. పురాతన కాలంలో స్వామివారు వేటకు వెళ్లే క్రమంలో కొండ ప్రాంతాలలో తిరుగుతున్న సమయంలో చెంచులక్ష్మి ని చూడటం జరుగుతుందని చెంచులక్ష్మిని వివాహమాడాలని నిశ్చయించుకొని వెళ్లడంతో చెంచు జాతి పెద్దలు స్వామివారిని మామూలు మనిషిగా అనుకోని కొన్ని షరతులు పెట్టడం జరుగుతుందట, వచ్చినవారు సాక్షాత్తు నరసింహస్వామి వారు కాదని సాధారణ మానవుడని వారి ఆచారం ప్రకారం స్వామివారికి కొన్ని షరతులు పెడతారు షరతూల ప్రకారం స్వామివారు చెట్టులు ఎక్కాలి ,గుట్టలు ఎక్కాలి, పులిని వేటాడి సంహరించాలి షరతులు నెగ్గితేనే చెంచులక్ష్మి వివాహ మార్గానికి అర్హులని ఆదేశిస్తారు. వారి షరతుల ప్రకారం పులిని వేటాడి సంహరించి చెంచులక్ష్మి వివాహమారుతారు. వారి సంప్రదాయ పద్ధతిలో వివాహం చేసుకొని స్వామివారు గుట్టపైకి రావటం జరుగుతుంది. అప్పటినుండి స్వామివారిని ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత నరసింహ స్వామి గా ఉంటారు. వివాహం చేసుకునేందుకు షరతులలో భాగంగా చెట్టు పైనున్న తేనెను తీసుకొని రావటం అత్యంత లోతులో ఉన్న చేపను వేటాడటం క్రూర మృగాలను వేటాడటం , పులిని సంహరించడం వేటాడటం అందులో భాగాలు. ఆనాటి నుంచి వస్తున్న వేట కార్యక్రమాన్ని ఆనవాయితీగా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఈ స్వామివారి వేట కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోష్ ఆచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యుల, మధు కుమార్ ఆచార్యులు, సంజయ్ కుమార్ ఆచార్యులు, హేమంత్ ఆచార్యులు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అత్యంత వైభవంగా నిత్య శోభగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకటేష్, రఘు, మరియు గ్రామాల ప్రజలు మాజీ ప్రజ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈరోజు శ్రీ లక్ష్మీనరసింహ వారి బ్రహ్మోత్సవాలు భాగంగా జరగబోయే కార్యక్రమాలు. వన మహోత్సవం కార్యక్రమం వన మహోత్సవం స్వామి వారు మధ్యాహ్నం మూడు గంటలకు వనవిహారానికి వెళ్ళటం చెంచులక్ష్మి వివాహమాడి గుట్ట పైకి రావడం జరుగుతుంది.

# మృతునీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణ సుతారి పెట్ కి చెందిన మహమ్మద్ ముక్తార్ ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వెళ్లి గుండెపోటుతో ఇటీవల మరణించగా పార్థివ దేహం నిన్న స్వగృహానికి తీసుకురాగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వపరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, జావేద్ హైదర్ పల్లి, అహమ్మద్, ఫిరోజ్, జమ్మూ, తదితరులు ఉన్నారు

## ఐఎంఏ ఆధ్వర్యంలో సిఐ నిరంజన్ రెడ్డికి సన్మానం

మెట్పల్లి, ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ (మెడల్ ఫర్ మెరిటోరియల్ సర్వీస్)కు ఎంపికైన మెట్పల్లి సిఐ ఏ. నిరంజన్ రెడ్డి ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్పల్లి శాఖ తరపున గురువారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అలాగే సిఐ కి ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం పట్ల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగసాగర్, డాక్టర్ రవి, డాక్టర్ అమరేశ్వర్, డాక్టర్ జాకబ్ కిరణ్, డాక్టర్ ఆనంద్ బాబు, డాక్టర్ నాగ నాయక్, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ మారుతీ రెడ్డి, డాక్టర్ సాగర్ పటేల్, డాక్టర్ రవీందర్, డాక్టర్ మహేష్, డాక్టర్ సదానందం, డాక్టర్ల బృందం పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ విజయవంతం చేద్దాం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ రాష్ట్ర మాల సంఘం ఫిబ్రవరి 14న రాష్ట్ర బంద్ పిలుపు మేరకు మండల ప్రజలంతా రాష్ట్రబంద్ కి సహకరించాలని ఇబ్రహీంపట్నం మండల మాలసంఘం అధ్యక్షుడు దేవానందం కోరారు. రిజర్వేషన్ ద్వారా మాలలు మాదిగల కంటే ఎక్కువగా లాభపడ్డారని, గుంజుకు తింటున్నారని మాపై నిందలు వేసిన మందకృష్ణ మాదిగ మమ్మల్ని నిందించే వాళ్ల సంఘంవారు ఆది నిజమని నిరూపిస్తే వాళ్లకు మారాష్ట్ర నాయకత్వం 25లక్షల నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే. దానికి మేముకూడా కట్టుబడిఉన్నామని తెలుపుతూ కేవలం ఎస్సీ వర్గీకరణపేరుతో మందకృష్ణ తన రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం అన్నదమ్ములలాగా కలిసున్న రెండు వర్గాలమధ్య చిచ్చుపెట్టి స్వలాభం పొందుతున్నాడని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎస్సీలలో ఉన్న ఇతర ఉపకులాలకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా మాల సంఘాల తరఫున రాష్ట్ర బంద్ కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని మండల ప్రజలంతా దీనికి సహకరించాలని కోరారు. ఉపాధ్యక్షుడు కారం ఇంద్రయ్య, రాష్ట్రనాయకులు గుజ్జరి ప్రకాష్, రవి, దూదిగాం గంగాధర్ బొల్లం మురళి, బోరిగం మహేష్, లక్కం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో బంగారం అపహర

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు బంగారం అపహరించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం అదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన వెలిచాల రుచిత గత మూడు రోజుల క్రితం కథలాపూర్ మండలంలోని తండ్రియాల గ్రామానికి తన తల్లి గారి ఇంటికి వచ్చింది. గురువారం అదిలాబాద్ వెళ్లే క్రమంలో కోరుట్లలోని కొత్త బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కింది. తన బ్యాగులో పెట్టిన పర్సు కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది. బస్సు ఎక్కే క్రమంలో రద్దీగా ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు తన బ్యాగులోని పర్సును ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పర్సులో సుమారు నాలుగు తులాల బంగారం, ఏడు వందల నగదు ఉన్నట్లు విలపించింది. కాగా, దొంగతనం జరిగిన ప్రాంతాన్ని కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా ఇద్దరు మహిళలు దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించిన్నట్లు సమాచారం.

## ఆదరించండి అందుబాటులో ఉండి సేవ చేస్తా ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలో మహాజన్ గార్డెన్లో ప్రైవేటు పాఠశాలల యజమానియా సంఘం సమావేశంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పర్యటనలో భాగంగా గురువారం ప్రచారం చేస్తూ ఇట్టి సమావేశంలో మెట్టుపల్లి విద్యావంతులను, న్యాయవాదులను మరియు డాక్టర్లను కలిసి మీయొక్క మద్దతు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థిగా సహాయ సహకారాలు అందించాలని కోరినారు అనంతరం ప్రైవేట్ పాఠశాల సంఘం ఆధ్వర్యంలో సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు మరియు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్స్ కు ఎల్లవేళలా నా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సభ ముఖంగా తెలుపుతున్నాను విద్యారంగంలో పెద్ద ముప్పై సంవత్సరాలు నుండి సేవలు అందిస్తూ ఇప్పుడు మరింత సేవ చేయడానికి మీ సాయం అందించాలని కోరారు ఇవి పట్టభద్రుల ఎమ్మెల్సీగా నన్ను ఎన్నుకుంటే ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి అందరికీ అండగా ఉంటాను పట్ట భద్ర నిరుద్యోగులకు అందరికీ అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో బోగారవి ప్రసాద్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినపల్లి శ్రీధర్ రావు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కిషన్ రావు, దొంతుల రాజకుమార్, బి ప్రసాద్, ఏ వి రామారావు, రాజశేఖర్, కే.గంగారెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మాజీ ఎంపిటిసి మృతి

భీమారం, ప్రభాతవార్త

మండలంలోని రాగోజిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అవ పాలవ్వ అనారోగ్యం తో బుధవారం రాత్రి మృతి చెందింది. పాలవ్వ రాగోజీపేట ఒడ్యాడ్ రెండు గ్రామాలకు ఎంపీటీసీ గా పని చేశారు. పాలవ్వ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఒడ్యాడ్ గ్రామంలో



## సింగరాయ స్వామి ఊరేగింపు

భీమారం, ప్రభాతవార్త

మండలంలోని ఒడ్యాడు గ్రామంలో శ్రీ సింగరాయ లక్ష్మీ నరసింహ స్వామి లను ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారి కళ్యాణం కనుల పండుగ చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుడుత జయశ్రీశ్రీనివాస్, ఉపసర్పంచ్ సూర మహేష్, ఏ.ఎం.సీ డైరెక్టర్ సురకంటి రాజేశం, బొమ్మెన ప్రశాంత్, దువాస గంగాధర్, మంతెన రాజేందర్, ఒర్రెమ్ నరేష్, మ్యాకల మహేందర్, బుడుత ప్రమోద్, మ్యాకల రాజేందర్, సురకంటి మోహన్ రెడ్డి, లింగంపెల్లి గణేష్, మ్యాకల మహేష్, బొమ్మెన రాహుల్, కుమార్, బొమ్మెన జలందర్, గంగాధర్, శివకుమార్ పంతులు శ్రీనివాసచార్యులు, వార్డు సభ్యులు, కుల పెద్దమనుషులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడి అరెస్టు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్పల్లి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పలు దొంగతన కేసులలో నిందితుడైన కర్ణాటక రాష్ట్రం, బీదర్ కు చెందిన భానోత్ శేషును గురువారం అరెస్టు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. సిఐ కథనం ప్రకారం.. నిందితుడు శేషు గత కొంతకాలంగా దొంగతనాల కేసులో కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతుండగా, న్యాయస్థానంనిందితుడి పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ విషయంలో నిందితుడిని పట్టుకోవడం కోసం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డిఎస్పి ఎ .రాములు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడు బీదర్ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో, మెట్‌పల్లి ఎస్సై 2 రాజు నాయక్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుల్ రమణ, జలంధర్ లతో కూడిన ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపి అతడిని అరెస్టు చేసి, నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. కాగా నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని కోర్టులో హాజరు పరచడానికి కృషి చేసిన మెట్పల్లి సి ఐ. ఏ. నిరంజన్ రెడ్డి, మెట్పల్లి ఎస్సై 1, పి. కిరణ్ కుమార్, ఇబ్రహింపట్నం ఎస్సై ఏ. అనిల్, మల్లాపూర్ ఎస్సై కే. రాజు మెట్పల్లి ఎస్సై 2 రాజు నాయక్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డిఎస్పీ రాములు లు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి

మెట్పల్లి, ప్రభాతవార్త:




ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుంటూ, దేశ ప్రగతికి రథచక్రాలుగా మారాలని, వారి అభివృద్ధి తో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని అన్నారు. మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలం లోని జగ్గాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు మానసిక ఆరోగ్యం, ప్రేరణ అంశాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ నేషన్ కోఆర్డినేటర్ అశ్విని , చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మానస, మహిళా సాధికారత బృందం జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, ప్రధానోపాధ్యాయులు రఘుపతి రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థిని విద్యార్థులు ఆకర్షణలకు లోను అవుతున్నారని, ముఖ్యంగా మొబైల్ ఫోన్ , ప్రేమ ఆకర్షణలోకి లోను అవుతున్నారని, ఆడపిల్లలకి సేఫ్ టచ్ అండ్ సేఫ్ టచ్ గురించి చెబుతూ వారిక విద్యకి అభివృద్ధికి తోడ్పడే విధంగా, చదువుని కొనసాగించాలి అని సూచించారు. బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి, బాలల హక్కుల గురించి వివరించడం జరిగింది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

డీపీఓ నోడల్ అధికారి శేషాద్రి





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని డీపీఓ నోడల్ అధికారి శేషాద్రి సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై గురువారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీపీఓ నోడల్ అధికారి శేషాద్రి మాట్లాడారు. ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించ బడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొ న్నారు. ఆర్ఓ లు 194, మంది ఏ ఆర్ఓలు 75 మంది , ఎంపీడీవోలు, ఎంపీఓలు శిక్షణకు హాజరయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో డీఎల్ పీఓ నరేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాల అభివృద్ధి

కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** సహకార సంఘ సభ్యులు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలను అభివృద్ధి చేసినట్లు కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. గురువారము గమ్ములోపేడ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో సహకార సంఘాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లినట్టు తెలిపారు. రైతులు మాపై ఉంచిన నమ్మకము, విశ్వాసము, బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు మెరుగైన సేవలు అందించినట్లు వెల్లడించారు. సంక్షేమమే లక్ష్యంగా సంఘ సభ్యుల సహకారంతో రాజకీయాలకు అతీతంగా సేవలు అందించినట్లు వివరించారు. బాధ్యతలు చేపట్టిన మొదట్లో కరోనా వ్యాధి వ్యాపించిందని, కరోనా వ్యాధిని అధిగమించే దిశగా సేవలను, కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లోని రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచి గోదాముల నిర్మాణం చేపట్టామన్నారు. నానో యూరియా డిఏపిలను అందుబాటులోకి తెచ్చామన్నారు. సంఘం ద్వారా రెండు డ్రోన్లు కొనుగోలు చేసి ఎకరాకు 350 రూపాయల చొప్పున పిచికారి చేస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా ఎం స్వస్ట్ ద్వారా రైతులకు ఆరోగ్య పరీక్షలకు గాను క్లినికులు ఏర్పాటు చేశామన్నారు. సంఘ డైరెక్టర్లు చైర్మన్లు పదవులు చేపట్టి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా రవీంద్రరావును పలువురు డైరెక్టర్లు, సింగిల్ విండో సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్ర రామంజగౌడ్, బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరెడ్డి, సింగల్ విండో సీఈవో రాజిరెడ్డి, మేనేజర్ సత్యం రావు, డైరెక్టర్లు రాజవీర్, కిష్టారెడ్డి, రాంరెడ్డి, భీమ్లా, మురళి, నాయకులు దయాకర్ రావు, సురేందర్ రెడ్డి, గంధ్యడపు రాజు, రాజిరెడ్డి, పెద్ద వేణి వెంకటి, ధనరాజ్, హనుమంత రెడ్డి, బండ రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త



పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీపి రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా లోని కార్మికుల వేతనాలు పెండింగ్ ఉన్నాయి గత 15 రోజులక్రితం రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పెండింగ్ వేతనాల కోసం నిధులు విడుదల చేసిన డిసెంబర్ నెల వేతనాలు కార్మికులకు అందించారు జూలై నుండి నవంబర్ వరకు వేతనాలు ఇంకా పెండింగ్ లోన్ ఉన్నాయి అన్నారు. కార్మికులకు మాత్రం గత జూలై నుండి నవంబర్ వరకు పెండింగ్ లో ఉన్నాయి రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలో కూడా నిధులు పెండింగ్ లో లేవు ఒక్క రాజన్న సిరిసిల్ల జిల్లా లోనే వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి . రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెల నుండి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా మొదటి తేదీన వేతనాలు అందిస్తాం అన్నారు 13 వ తేదీ వచ్చిన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు పడలేదు అన్నారు. సమస్యలపై స్పందించి వెంటనే పెండింగ్ వేతనాలు ప్రతినెలా సబ్బులు , నూనెలు మరియు రక్షణ పరికరాలు తక్షణమే అందించాలని అన్నారు. కార్మికుల వేతనాలపై పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, లోకిని శ్రీనివాస్, నారపురం నర్సయ్య, అక్కల అంజయ్య గౌడ్ , సందెల మహేష్ , రాజశేఖర్, అనిల్ కార్మికులు పాల్గొన్నారు

# ఆర్మీ సెలక్షన్స్‌కు ఉచిత శిక్షణ

– ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్

**ముత్తారం, ప్రభాతవార్త.** అగ్ని వీర్ ఆర్మీ ఉద్యోగాల కోసం ఆసక్తి, అర్హత గల అభ్యర్థులకు ఉచిత శిక్షణను ఇవ్వనున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. 18 నుంచి 21 సంవత్సరాల వయస్సు గల పురుషులు, మహిళలకు ఈ శిక్షణను ఈ నెల 15 నుంచి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ముత్తారం పోలీస్ స్టేషన్ వివరాలను తెలియజేయాలని సూచించారు.

# సిరిసిల్ల వార్త



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ , పెన్నులు అందజేత

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్స్ , పెన్నులు పంపిణీ చేశారు . పదో తరగతి చదువుతున్న దాదాపు 30 మంది విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు అందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి , మరియు ఉపాధ్యాయ బృందం, అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షులు పసుల నరేష్ , కమిటీ సభ్యులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల తనిఖీ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట



మండల కేంద్రములో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులు రికార్డులు గురువారం తనిఖీ చేశారు . కమిటి సభ్యులు వల్లంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్,ఉపాధ్యాయుడు వంశీధర్ రెడ్డి, దాచారం పాఠశాల ఉపాధ్యాయుడు నరేందర్ రెడ్డిలు విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్ చంద్ర , మధు సూదన్ రావు ,మంజుల, ప్రదీప్ రెడ్డి , లత , పుష్పలత, సునిత, కవిత లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ముత్తారం, ప్రభాతవార్త.** ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నిమ్మతి ఆశాలు తండ్రి నిమ్మతి లింగయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ లింగయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కొలిపాక కనకమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు నాంసాని సమ్మయ్య, దుబాసి శ్రీనివాస్, నిమ్మతి రమేష్ తదితరులున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కూల గణన

## 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో నిబద్ధతగా ఉన్నాం

## 3.1 శాతం మంది కులగణాలలో నమోదు చేసుకోవాలి

## ఈనెల 28 లోపు ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

## బిజెపి మంత్రులు 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్రంలో ఆమోదింప చేయాలి

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,,:*

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే కులదరణ చేయడం జరుగుతుందని 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అందే విధంగా బిజెపి మంత్రులు కేంద్రంలో సవరణ చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భావాన్ లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం కల్పించవలసిన హక్కులను కల్పించబడిన విధంగా దశాబ్ద కాలంగా వర్గీకరణ నాంచబడిందనీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కల నెరవేరబోతుందని పేర్కొన్నారుసుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా మన తెలంగాణ రాష్ట్రంలో తీర్పు వచ్చిన తదుపరి తెలంగాణ రాష్ట్రం దళితులలో ఉండే అటువంటి జనాభా ప్రాతిపదికన సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని పరిగణలోకి తీసుకొని ఏ బి సి వర్గీకరణ చేయబడే విధంగా చట్టం రూపొందింప చేయబడడానికి శాసనసభలో నివేదిక సమర్పింప చేయబడడం జరిగింది అన్నారుబలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ కల్పనలో రాష్ట్ర అత్యున్నతమైనటువంటి న్యాయస్థానం ఒక డెడికేటేడ్ కమిషన్ ద్వారా మాత్రమే బలహీన వర్గాలకు కల్పించేటటువంటి రిజర్వేషన్ సౌకర్యాలను కల్పించేటువంటి అవకాశం ఉంటుందని పేర్కొనడంతో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన కల్పించేటువంటి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని భావనతోని డేడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం డెడికేటేడ్ కమిషన్ నివేదిక అనుగుణంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పింపచేయాలని భావనతోనే శాసనసభలో శాసనమండలిలో నివేదిక సమర్పింప చేయబడిన విషయం మనందరికీ తెలిసినదే అని పేర్కొన్నారునివేదికకు సంబంధించి కొన్ని రాజకీయ పార్టీలు కానీ కొన్ని ప్రజా సంఘాలు కానీ భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయడంతో వాళ్లలో ఉన్నటువంటి అనుమానాలను కూడా తొలగింప చేయవలిసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది అనే భావనతోని ఏ మాత్రం బేషజాలకు పోకుండా 96. 9 వరకు మాత్రమే ఈ కుల గణనలో ఆ కుటుంబాలు వారి యొక్క వివరాలు ఇవ్వడం జరిగింది అన్నారుమొన్న జరిగిన సర్వే లో 3.1శాతం పెండింగ్ లో ఉంది. మిగిలిన సర్వే పూర్తిగా నిర్వహించే విధంగా మళ్ళీ సర్వే చేస్తున్నాం. అని పేర్కొన్నారు42శాతం రిజర్వేషన్ల కల్పించటంలో నిబద్ధత గల రాజకీయ పార్టీ గా రిజర్వేషన్ విధి విధానాలను కల్పించటంలో ముందుకుసాగుతుంది..పార్లమెంటు లో బిల్లు ఆమోదం చేసుకొని కేంద్రానికి నివేదించి చట్టపరంగా దానికి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది. అన్నారుబిజెపి పార్లమెంట్ సభ్యులతో పాటు అన్ని పార్టీలు ఈ బిల్లు ఆమోదం పొందే విధముగా చూడాలి. అన్నారు ఈ 42శాతం రిజర్వేషన్ కల్పనలో యావత్ సమాజం హర్షం వ్యక్తం చేస్తుందనీ పేర్కొన్నారుమతప్రాతిపదికన కాకుండా బలహీన వర్గాలకు వికాసం కల్పించే విధంగా బండి సంజయ్ ఆలోచన చేయాలి. అన్నారుకిషన్ రెడ్డి బండి సంజయ్ కేంద్రంలో మంత్రి వర్గ సభ్యులుగా ఉన్నారు మీపైన బాధ్యత ఉన్నది అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు మాటలకు పరిమితం కాకూడదు రాష్ట్ర ప్రభుత్వం అయిన కేంద్ర ప్రభుత్వం అయిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల రూపకంగా అమలు చేయబడలని సంకల్పంతోని 3.1 శాతం సర్వే తిరిగి చేపట్టడం రేపు శాసనసభలో దాని బిల్లు ఆమోదింప చేసుకొని కేంద్రానికి పంపడం జరుగుతుంది ఉన్నారుఈ నిర్ణయం పట్ల యావత్ సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది అన్నారుబలహీన వర్గాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితం కాకుండా చేతల రూపకంగా వారికి 42 శాతం రిజర్వేషన్ హక్కు కల్పింప చేయబడేవిదంగా చర్యలు చేపట్టడాన్ని సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది అన్నారుతెలంగాణ రాష్ట్రంలో డెడికేటేడ్ కమిషన్ ఈ కులగనన సర్వే చేపట్టడం దానికి అనుగుణంగా వస్తున్నటువంటి జనాభాను కుల గణన తోని వివరాలు సేకరించి దానికి అనుగుణంగా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పింప చేయబడే విదంగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ శాసనసభ ద్వారా బిల్లు ఆమోదింపజేసీ కేంద్రానికి నివేదిస్తాం అన్నారుబండి సంజయ్ విద్వేషాలు రెచ్చగొట్టే విదంగా కాకుండా బలహీన వర్గాలకు సంక్షేమం కాంక్షించే వారిగా ప్రాతిపదికన కల్పింపవలిసిన రిజర్వేషన్ 42 శాతం కల్పింప చేయబడటానికి పార్లమెంట్ లో బిల్లు ఆమోదింపచేసి రాష్ట్రపతి ద్వారా రాజ్యాంగ సవరణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారుప్రస్తుతం నేను పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది అన్నారుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని కూడా మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా ఎన్నుకోవాలని కోరుతున్నాను అన్నారు14 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు పొన్నాల గార్డెన్ లో పట్టభద్రుల మీటింగ్ లో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పేర్కొన్నారుధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రలో భాగంగా దేశంలో ఉన్న కులగణన జరగాలని వారికి అందే ఫలాలు అందించాలని ఆలోచన చేశారు.మొన్న జరిగిన సర్వే లో కొంతమందివి సర్వే జరగలేదు వారీ కోసం ఈ నెల 28వరకు పొడిగించింది.అన్ని కులాల వారికి రిజర్వేషన్ ఫలాలు అందాలంటే అందరు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఉన్నారుకేసీఆర్, కేటీఆర్ వారి వివరాలు సర్వే లో తెలపాలని కోరుతున్న మని పేర్కొన్నారు. సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని వారి వారి వివరాలు తెలియజేస్తేనే అన్ని విధాలుగా అందరికీ ఆంబోదయోగంగా ఉంటుందని ఈనెల 28 వరకు నిర్వహించారు గతంలో పేరు నమోదు చేసుకుని వారు ఇప్పుడు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్ దుర్గాయ్య గుంటు జగదీశ్వర్ రాధా కిషన్ రావు జిల్లా గంగాధర్ కమటాల శ్రీనివాస్ పూర్ణచందర్ కరి భూమా గౌడ్ రాజేష్ , నల్ల స్వామి రెడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు



## విజ్ఞాన విహారయాత్రలో పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాల విద్యార్థులు

*ప్రభాత వార్త బీర్పూర్.*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో బుధవారం రోజు పీఎం శ్రీ పథకంలో భాగంగా ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ



ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గారి ఆధ్వర్యంలో విజ్ఞాన విహార యాత్రకు వెళ్లినట్టు తెలిపారు. ఇందులో భాగంగా పొలాస లో ఉన్న ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఉన్న వాతావరణ పరిశోధన కేంద్రం, సేంద్రియ ఎరువులతో పంటలు పండే విధానం వెర్మి కంపోస్ట్ , పైపు కంపోస్టు, వివిధ రకాల యంత్రాలను మరియు వివిధ రకాల పంటలను సందర్శించడం జరిగింది అలాగే ప్రాచీన చారిత్రక కట్టడం అయినా శ్రీ పొలిస్తేశ్వర స్వామి దేవస్థానం, మరియు సహస్ర లింగాల దేవస్థానం సందర్శించడం జరిగింది. ఈ విజ్ఞాన విహారయాత్ర ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ అవగాహన చేశారు ఇందులో ప్రాచీన చారిత్రక కట్టడాలు, చరిత్ర ,సంస్కృతి గూర్చి అవగాహన చేశారు, వినడం కంటే ప్రత్యక్షంగా చూసి పరిశీలించిన ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందని అలాగే ఆసక్తి పెరుగుతుందని వివరించారు. ఈ విహారయాత్రలో జుపాక సుదర్శన్ ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు ఎం .రమాదేవి, బి. నాగరాణి, బి. స్వరూప, బి. లలిత మరియు వంట సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యేంద్ర దాస్ చిత్రపటానికి భారత్ సురక్ష సమితి నాయకులు నివాళులు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

అయోధ్య రామ మందిర ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ మృతి పట్ల గురువారం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారుఅయోధ్య రామ మందిర ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ కన్నుమూత వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ సత్యేంద్ర దాస్ మహారాజ్ మరణం అత్యంత విచారకరం అని.. ఆధ్యాత్మిక ప్రపంచానికి ఆయన మృతి తీరని లోటని చెప్పుకొచ్చారు. శ్రీరాముడు ఆయన పాదాల వద్ద స్థానం కల్పించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఆయన జీవితమంతా రామ్ లల్లా పాదాల వద్దే గడిచిందని గుర్తు చేశారు. సత్యేంద్ర నాథ్ సద్గుణవంతుడని.. శ్రీరామ మందిర ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిదిళీ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లూ, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరెందులా శ్రీనివాస్,బాషెట్టీ ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బషెట్టీ దుబ్బరజము, గధసు భూమన్న, మహేష్ సంపత్ రావు, రామచంద్రం, కొత్తకొండ బాలన్నా, శ్రీహరి ,శ్రీనివాస్ రావు, కిషన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు



## రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిబంధనలు పాటించాలి

**డిఫాల్ట్ డబ్బులను మార్చి 31లోగా మిల్లర్లు చెల్లించాలి..**

**దించుకున్న ధాన్యానికి 10 బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సిందే..**

**ఈ అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలి..**

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా..**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

డిఫాల్ట్ డబ్బులను మార్చి 31 లోగా మిల్లర్లు చెల్లించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డిఎస్ లతా ఆదేశించారు. ఈ నిబంధనను మిల్లర్లు కచ్చితంగా పాటించాల్సిందేనని సూచించారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు, డిఫాల్ట్ అయిన మిల్లర్లతో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత సమీక్ష నిర్వహించారు. 20192020 నుండి 2023 2024 సంవత్సరంలో డిఫాల్ట్ అయిన మిల్లర్లు 25 తో కలిపి వారికి మార్చి 31 తేదీలోగా డిఫాల్ట్ అయిన డబ్బులను ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు. డబ్బులు చెల్లించే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఖరీఫ్, 202425 సంవత్సరం దించుకున్న ధాన్యానికి సంబంధించి 10 బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. డిఫాల్ట్ అయిన మిల్లర్లకు ఇదే చివరి అవకాశం అని, స్టేట్ పుల్ బియ్యం పెట్టుకునేందుకు చివరి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను ఎప్పటికప్పుడు పాటించాలని, నిబంధన పాటించని యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు వ్యవహరించాలని సూచించారు ఈ సమావేశములో డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లై డిఎస్ఓ, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత,సఖి సేవలపై అవగాహన కల్పించాలి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సఖి కేంద్రం, మహిళా సాధికారత విభాగం సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సఖి కేంద్రం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం మేనేజ్మెంట్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సఖి సేవలను గురించి అందరికీ తెలిసేలా ప్రజలు సందర్శించే స్థలాలలో, కలెక్టరేట్ ప్రాంగణంలో బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. వయోవృద్ధుల సమస్యలపై ఆర్డీవో కార్యాలయానికి, ప్రజావాణికి వస్తున్న వారికి అవసరమైన సహాయం, కౌన్సిలింగ్ అందించాలని ఆదేశించారు. సఖి కేంద్రానికి వచ్చే బాధిత మహిళలకు ఏదైనా సహాయం కావాలంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పనిచేసే ప్రదేశాలలో మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన ఐసిసి కమిటీల గురించి తెలిసే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. విద్యార్థులు పెడదోవ పట్టకుండా పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసులు కూడా ఈ కౌన్సిలింగ్లో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి కొంతమంది మత్తు పదార్థాలకు అలవాటు పడడం బాధాకరమన్నారు. విద్యాశాఖ, పోలీసులు ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలకు ఉత్తమ విలువలు నేర్పించాలని, కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా చూసేందుకు మండలానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని అన్నారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం, మహిళా సాధికారత కేంద్రం సేవలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి కే.సబిత, బీఎండబ్ల్యూఓ పవన్ కుమార్, డీఈఓ జనార్ధన్, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి కలెక్టర్ పమేలా సత్పతి

## ఆర్ఓలు,ఏఆర్ఓలకు శిక్షణ

*కరీంనగర్,ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణపై కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. అందువల్ల ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కరదీపికను రిటర్నింగ్ అధికారులు తప్పనిసరిగా చదవాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నత అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పార్టీ గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు దేవి శ్రీనివాస్, టీ.సంపత్, ఆర్.రవీందర్, పరశురాం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిపిఓ పవన్ కుమార్, పాల్గొన్నారు.



# దత్తత ఉత్తర్వులు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహ నుండి పిల్లలను దత్తత తీసుకున్న దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరేట్లో దత్తత ఉత్తర్వులు అందజేశారు. శిశు గృహ నుండి ఐదుగురు మగ శిశువులను, నలుగురు ఆడ శిశువులను వరంగల్, సిద్ధిపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, నల్గొండ జిల్లాలకు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు. వారందరికీ కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. అందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కర్ర సబిత, డిసిపిఓ పర్వీన్, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్, రమాదేవి పాల్గొన్నారు.



# ఐదేళ్లు అభివృద్ధికి సహకరించిన సభ్యులకు రుణపడి ఉంటా..

## గట్టుదుద్దనపల్లి సంఘం అధ్యక్షుడు రాధా కిషన్ రావు..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

గట్టుదుద్దనపల్లి సంఘం అధ్యక్షుడిగా ఐదేళ్లుగా తమ వంతుగా రైతులకు ఎంతో సేవలు అందించామని అభివృద్ధికి సహకరించిన సభ్యులకు, పాలకవర్గానికి జీవితకాలం రుణపడి ఉంటాన్నాని గట్టుదుద్దనపల్లి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు అన్నభేరి రాధా కిషన్ రావు అన్నారు. గురువారం మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం అర్ధవార్షిక సాధారణ సభను ఆధ్యక్షుడు అనభేరి రాధాకిషన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన సభలో ఇటీవల మృతి చెందిన సభ్యులకు సంతాప సూచకంగా మౌనం పాటించారు. అనంతరం సమావేశానికి హాజరైన సభ్యులకు అర్ధవార్షిక నివేదికను సీఈఓ రామయ్య చదివి వినిపించారు. సభ్యులు అడిగిన పలు అంశాలపై అధ్యక్షుడు, సీఈఓ కులకుషంగా వివరిస్తూ, నివృత్తి చేశారు. రైతులకు యూరియాను అందుబాటులో ఉండేలా చూడాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాధా కిషన్ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 14వ తేదీతో ఇప్పుడు ఉన్న పాలక వర్గం పదవీ కాలం ముగుస్తుందనీ, అయినప్పటికి సంఘం అభివృద్ధి కోసం తమ వంతుగా మా సేవలను అందిస్తామనీ, అధ్యక్షుడు తెలిపారు. మాకు ఇంతటి గౌరవం ఇచ్చింది సంఘం సభ్యులని మీరు లేనిదీ మేమెక్కడ ఉంటామనీ, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి మేము కృతజ్ఞతగా ఉంటామన్నారు. సంఘంకు చెందిన భూమి నేషనల్ హైవే రోడ్డు విస్తీర్ణంలో భాగంగా కొంత పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డప్పటికీ, ప్రజాప్రతినిధుల సహకారంతో నూతన భవనం నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. ఆనభేరి రమణారావు స్థాపించిన ఈ సంఘాన్ని మరింత అభివృద్ధి బాటలో పయనించేందుకు వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్నాననీ, అందుకు గర్విస్తున్నాననీ, సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే రమణారావు విగ్రహాన్ని సైతం త్వరంలో నిర్మించే నూతన సంఘ భవన ప్రాంగణంలో ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ నూతన కార్యాయాన్ని ప్రారంభించేందుకు సహకార సంఘాల కేంద్ర మంత్రి అమిసను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సభ్యులకు వివరించారు. ఈ సంఘానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నందును ఇటీవల ఆసియాలోనే ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి నాకు ప్రత్యేక ఆహ్వానం అందినట్లు, ఈ ఆహ్వాణం నాకు సభ్యులు ఇచ్చిన గౌరవమే కదా అన్నారు. సంఘంలో అవినీతికి పాల్పడిన ముగ్గురు సీఈఓ పై చర్యలు తప్పవని, అలాగే సంఘంలో ఆరుగురు సిబ్బంది అవినీతికి పాల్పడగా ఇప్పటికే నలుగురిని విచారణ చేపట్టి పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించామని, మరో ఇద్దరిపై విచారణ కొనసాగుతుందని అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు కర్క అనంత రెడ్డి, పాలక వర్గ సభ్యులు మ్యాదరి మల్లేశం, అవుదరి విజయ, పెంచాల రాజయ్య, చిరుతల యాదగిరి, కర్క చంద్రశేఖర్ రెడ్డి, గుంటి మల్లేశం, పాశం సమ్మయ్య, చెన్నాడి నర్సింహ రెడ్డి, అన్నాడి తిరుపతి రెడ్డి, సిబ్బంది, మూడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# ర్యాంకులు కైవసం చేసుకున్న పారమిత విద్యార్థులు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజర



వగా, రెండవ లెవల్ లో నిర్వహించిన ఒలింపియాడ్ లో ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి మొదటి, రెండవ, మూడవ, నాల్గవ ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో అవార్డులు గెలుపొందిన విద్యార్థులలో సి.హెచ్.వెంకట మోక్షిత్, కె.అగస్త్య, సి.హెచ్. కశ్యప్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు, బి.సంహిత్ రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, హార్దిక్ గోయల్ రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు, 8 వ తరగతి కి చెందిన టి.మన్విత్ రావు రాష్ట్రస్థాయిలో 4 వ ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి. రమణ, వినోద్ రావు, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ , గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ పాయింట్ లో తనిఖీలు

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

మానకొండూరు మండలం ఊటూరులోని ఇసుక రిచ్ పాయింట్ వద్ద రవాణా, రెవిన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు తనిఖీలు చేశారు. గురువారం రీచ్ రికార్డులను పరిశీలించారు. ఇసుక యార్డుకు వాహనాలు వెళ్లే దారిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అనుమతి కంటే ఎక్కువ లోడును తరలిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలను నిరంతరం తనిఖీ చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, ఎంవిఐ రవి కుమార్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొలిటికల్ పార్టీల నాయకులతో ఎంపిడివో సమావేశం

బోయినిపల్లి, ప్రభాత వార్త:
గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో ఎంపిటిసి, జడ్‌పిటిసిల వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్



లిస్టు పబ్లికేషన్ అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అథారిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమా జయశీల మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఎండపల్లి పరశురాములు, మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, టైపిస్టు వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబాల లో అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### -- డ్రైవర్ పై కేసు నమోదు

### -- సిఐ హరికృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మాండలం అంబాల గ్రామంలో అనుమతులు లేకుండా



మానేరు వాగు, పోతిరెడ్డిపల్లి, విలాసాగర్ గ్రామాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేసే ట్రాక్టర్లను గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జమ్మికుంట మండలంలోని గోవిందపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ పుట్టల కిట్టు ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండలం గుండెడు గ్రామంనకు చెందిన సిలువేరు కేతమ్మ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంది. మానసిక క్షోభ కు గురై కేతమ్మ జీవితం పై విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని చనిపోయింది. ఇట్టి విషయంపై భర్త ఐలుకొమురయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్టు సిఐ హరికృష్ణ తెలిపారు.

## 17 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

కమలాపూర్, ప్రభాత వార్త:
టాస్క్ ఫోర్స్ పోలీసులు కమలాపూర్ మండలంలో పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆకస్మిక తనిఖీల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో బండ శ్రీనివాస్ నివాసం నుండి 17 క్వింటాళ్ళ పిడిఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాగా సిఐ హరికృష్ణ శ్రీనివాస్ నివాసంలో ఆకస్మాత్తుగా తనిఖీ చేసి పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:
భారత కోకిల సరోజినీ నాయుడు 146వ జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో




ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు జయంతిని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆంగ్ల దినోత్సవంగా ప్రకటించింది. జాతీయ మహిళా దినంను పురస్కరించుకొని పాఠశాలలో సాంస్కృతిక, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతుల అందజేశారు. సరోజినీ గొప్పతనాన్ని ఈ సందర్భంగా పిల్లలకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రోజా, ఉపాధ్యాయులు అర్చన, అవస్తి, శ్రీనివాస్, పలకల ఈశ్వర్ రెడ్డి, స్వామిరావు, విజయ, మాధవి లత, శ్రావణి, జమున, కందుకూరి శోభరాణి, మ్యాక రాములు, సదానందం పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేఖర్ రావు కే ట్రస్మా మద్దతు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావు కే తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు హుజురాబాద్ మండల ట్రస్మా అధ్యక్షులు వకుళాభరణం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్ స్కూళ్ల ప్రయోజనం కోసం పోరాటం చేసే ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావుకే తెలంగాణలోని



అన్ని ప్రైవేటు పాఠశాలల ఉద్యోగులు తమ మద్దతిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రయోజనాల కోసం పాటుపడే వ్యక్తి యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. రాబోయే కాలంలో ప్రైవేట్ పాఠశాలల ప్రయోజనాల కోసం, అందులో పని చేసే ఉపాధ్యాయుల హక్కుల కోసం పాటుపడే వ్యక్తి శేఖర్ రావు అని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు, భీమా సౌకర్యం కల్పించే విషయంలో ప్రభుత్వంతో పోరాడి సాధించే శక్తి ఆయనకే ఉందని అన్నారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులందరికి 25 కిలోల బియ్యం, రెండువేల రూపాయలు ప్రభుత్వం నుండి ఇప్పించిన ఘనత ఆయనదేనని అన్నారు. కార్పొరేట్ శక్తుల నుండి విద్యా వ్యవస్థను కాపాడడానికి యాదగిరి శేఖర్ రావు చేస్తున్న కృషికి రాష్ట్రంలో ఉన్న బడ్జెట్ స్కూలు అన్ని మద్దతు ఇస్తున్నాయని అన్నారు. బడ్జెట్ స్కూలు బతికితే అందులో పని చేసే ఎంతో మంది నిరుద్యోగ ఉపాధ్యాయులకు లాభం జరుగుతుందని, పేద, మధ్య తరగతి తల్లిదండ్రులకు సైతం తక్కువ ధరలో చదువులు లభిస్తాయని అన్నారు. అందుకే ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యజమానులు అన్ని పాఠశాలలను తిరిగి స్వచ్ఛందంగా యాదగిరి శేఖర్ రావు గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి పారెడ్డి రవీందర్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్, కోశాధికారి దాసరి కోటేశ్వర్, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, విన్సెంట్ జార్జి, ఏనుగు మహిపాల్ రెడ్డి, గోపాల్, వెంగళరావు, తిరుపతి యాదవ్, విజయ్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి...

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం కొండపాక గ్రామ మానేరు ప్రాంతంలో గల పొలాల గట్టు ప్రక్కన గల ట్రాన్స్ ఫార్మర్ కనెక్షన్ తగిలి అదే గ్రామానికి చెందిన దాట్ల మల్లయ్య ఎద్దు గురువారం మృతి చెందింది. చుట్టూ ప్రక్కల గల రైతులు గమనించి రైతును ఎద్దు వద్దకు వెళ్లకుండా చేసి వెంటనే విద్యుత్ అధికారులకు ప్రమాదం పై సమాచారం అందించడంతో విద్యుత్ సరాఫరాను నిలిపి వేశారు. కాగా ఎద్దు ధర రూ. 80 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు మల్లయ్య బోరున విలపించాడు.

# హుజూరాబాద వార్త



## పట్టు పరిశ్రమ కేంద్రాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి లో నిమ్మల స్వామి రెడ్డి నిర్వహిస్తున్న సెరికల్చర్ సాకీ పట్టు పరిశ్రమ కేంద్రాన్ని సెంట్రల్ సీక్రెట్ సిఎస్ ఆర్టిఏ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్తల బృందం గురువారం





పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. సెంట్రల్ మల్బరీ ఆకులకు ఉన్నటువంటి వివిధ రకాలైన రోగాలు, వాటి యొక్క నివారణ చర్యలు రైతులకు తెలియజేయడం జరిగింది. శాస్త్రవేత్తలు కొత్తగా కనిపెట్టిన రూట్ రాతి కెమికల్ ను దానిని రైతులు ఏ విధంగా ఉపయోగించాలని, ట్రాప్స్ లాభదాయకంగా ఎలా రావాలి అనే దాని గురించి వారు తీసుకోవాల్సిన నివారణ చర్యలు, పాటించవలసిన పద్ధతులు శాస్త్రవేత్తలు విశ్వసించిన ప్రకారంగా చేయమని సలహాలు ఇచ్చారు. సెరికల్చర్ పట్టు పరిశ్రమ సాగుతో రైతులు ఎంతో లాభాన్ని పొందువచ్చుని, ఏ ఇతర పంటలో లేని ఆదాయం పట్టు పరిశ్రమలో ఉందని, మెలకువలు, జాగ్రత్తలు పాటిస్తే రైతులు అధిక దిగుబడి పొంది తక్కువ సమయంలో ఎక్కువ లాభం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ భాగ్య, డాక్టర్ అరుణ్ కుమార్, మల్లికార్జున్, ఆర్ఎస్ఆర్ ములుగు సైంటిస్ట్ రాఘవేంద్ర, ఆర్ఎస్ఆర్ జిల్లా బిహెచ్ఎస్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు జమ్మికుంట సిఐ వరంగంటి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.... గురువారం ఉదయం జమ్మికుంట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తన సిబ్బందితో పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా కోరపల్లి రోడ్డు దగ్గరలో ఉన్న అగ్రికల్చర్ మార్కెట్ దగ్గరికి చేరుకునే సరికి జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల మహేష్(27) ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 02 యుసి 7856 గల ట్రాక్టర్ లో ఇసుకను లోడ్ చేసుకొని తీసుకొని వెళ్తుండగా ఆపి పర్మిషన్ లెటర్ అడిగి అనుమతి పత్రాలను పరిశీలించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు, ఆధారాలు లేకుండా తీసుకొని అక్రమంగా తరలిస్తున్నాడని విచారణలో తేలగా అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి తెలిపారు.



## బాలల సమస్యలపై 1098కు ఫిర్యాదు చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష బాలల సంరక్షణ చర్యలపై రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

బాలల సమస్యలపై ఫిర్యాదులు అందించేందుకు 1098నెంబర్‌కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బాలల సంరక్షణ చర్యలపై సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లలో స్పాన్సర్షిప్‌కు అర్హులైన పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలని, గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బాలల పై జరిగే లైంగిక దాడులను నివారించేందుకు సంబంధిత వ్యవస్థలతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల కార్మికులు లేని జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని ఇటుక బట్టీ లలో పని చేసే పిల్లలు గుర్తించి వారికి విద్య అదే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లల ద్వారా జరిగే భిక్షాటన వివరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు ఎక్కడైనా కనబడితే 1098 కు ఫోన్ చేసి వివరాలు అందించాలని అన్నారు.అనాథ పిల్లలను బాల సదనంలో చేర్పించ వచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ , మటన్ సెంటర్ లలో పరిశుభ్రత పాటించాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలుమున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్ ప్రభాతవా

మున్సిపల్ పరిధిలో ఉన్న చికెన్, మటన్, సెంటర్ లలో పరిశుభ్రతను పాటించాలని దుకాణ యజమానులకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ సూచించారు. గురువారం పలు చికెన్ మటన్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించి లేదని చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనల ప్రకారం చికెన్, మటన్, సెంటర్ యజమానులు తమ దుకాణాలలో శుభ్రత పాటించి వ్యర్థ పదార్థాలు నిలువ లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లి ఈగలు, దోమలు రాకుండా చూడాలని, స్వచ్ఛమైన మంచినీరును శుభ్రపరచేందుకు వాడాలని, ప్రజలకు నాణ్యతతో కూడిన చికెన్, మటన్ విక్రయించాలన్నారు. ఎట్టి పరిస్థితిలో మృతి చెందిన కోళ్లను, మేకలను, కోసి విక్రయించవద్దని ప్రజల జీవితాలతో చెలగాటం ఆడితే సహించమని, కొందరు చికెన్, మటన్ సెంటర్లు యజమానులు మృతి చెందిన కోళ్లను, మేకలను, సైతం కోసి విక్రయిస్తున్నారని అలాంటివి ఇక ముందు జరిగితే చర్యలు తప్పవని, సెంటర్లలో ఎలాంటి దుర్గంధం వెలువడకుండా చూడాలని, ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని అన్నారు. కోళ్ల , మేకలు నుండి వచ్చిన వ్యర్థాన్ని డ్రైనేజీలలో ఊరు చివర రోడ్ల పక్కన పడేసిన వారిపై చర్యలు తీసుకొని జరిమానాలు విధిస్తామని సెంటర్ యజమానులు



విధిగా నిబంధన ప్రకారం చికెన్, మటన్, విక్రయించాలని, ని బంధనలు అతిక్రమించి విక్రయిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇకనుండి నుండి తరచూ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. కమిషనర్ వెంట కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమష్టిగా కృషితోనే సింగరేణి మరింత పురోభివృద్ధి

### సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్

### ఆర్జీ Iలో సందర్శించిన సిఅండ్ఎండి జిడికె II, ఓసిపి 5 ఉద్యోగులతో ముఖాముఖి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సమష్టిగా కృషితోనే సింగరేణి మరింత పురోభివృద్ధి సాధిస్తుందని సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ అన్నారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్, నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు ఆర్జీ 1 ఏరియాలో గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జిడికె 11వ గని,



ఓసిపి 5 ప్రాజెక్ట్ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తమకు కేటాయించిన విధులను తప్పని సరిగా ఎనిమిది గంటల సమయంలో పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. భారీ యంత్రాల వినియోగ సమయాన్ని మరింత పెంచాలని అన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే సూపర్వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్, సపోర్ట్ మెన్, వివిధ కేటగిరిలలో పనిచేస్తున్న ఉద్యోగులతో ఆయన ముఖాముఖిలో మాట్లాడి వారి కావాల్సిన సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.

జిడికె 11, ఓసిపి 5 ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న ఉద్యోగులు సింగరేణి సిఅండ్ఎండితో మాట్లాడుతూ వివిధ రకాల యంత్రాలు, విడిభాగాలు బాగా పాత్కదెనప్పటికీ వీటితోనే పనులు వెల్లదీస్తున్నామని, వాటి స్థానంలో నూతన మెషనరీలను ప్రవేశపెట్టడం వలన పనులు మరింత పురోగతిలో కొనసాగుతాయని తెలిపారు. ఉద్యోగుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సిఅండ్ఎండి త్వరలోనే నిజ నిర్ధారణ చేసి, వీటికి సంబంధించిన పనులను త్వరగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సిఅండ్ఎండి ఆదేశించారు. భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత దిశగా పని చేయాలని, తప్పనిసరిగా గని యొక్క నిర్దేశిత వార్షిక లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, రక్షణ జిఎం కెహెచ్ఎన్ గుప్త, క్వాలిటి జిఎం డి.వైద్య, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఓసిపి 5 ప్రాజెక్టు ఆఫీసర్ కే.చంద్రశేఖర్, ఎసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు డివి రావు, అంజనేయ ప్రసాద్, ఆంజనేయులు, వరప్రసాద్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, మెనేజర్లు రమేష్ బాబు, అనిల్ గబాలే, బి.మల్లేష్, గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు, స్వామి, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోషం, సీనియర్ పిఓ హన్మంత రావు, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులున్నారు.

## సుపరిపాలన అందించే లక్ష్మంతో కులగణన

### బిసిలకు న్యాయం చేయడమే లక్ష్మంగా 42శాతం రిజర్వేషన్లు

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సుపరిపాలన అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన చేపట్టిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడారు. బిసిలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా 42శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలోని బిసిలకు న్యాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగానే కుల గణనను చేపట్టామని, కులగణన రిపోర్ట్‌లో మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే యుద్ధ ప్రతిపాదికన వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించబోతున్నామని, అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్, అటు దేశంలో బిజెపి పార్టీలు బిసిలను, బహుజనులను హీనంగా చూసిన చరిత్ర ప్రజలందరికి తెలుసునని, మాయ మాటలతో బిసిలను మోసం చేశాయని, గత ప్రభుత్వాల వ్యవహారాన్ని బిసిలు, బహుజనులు గమనించే వారికి తగిన బుద్ధి చెప్పారని, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ కపట ప్రేమను కురిపిస్తున్నారని అన్నారు. ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసిన బిసిలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధి, వాణిజ్య, వ్యాపార రంగాల్లో అగ్ర భాగాన నిలపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. దేశం మొత్తం గర్వపడేలా తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నామని అన్నారు. అభివృద్ధి చూడలేక ఎవరు ఎన్ని అవాకలు చవాకులు పేలిన రామగుండం నియోజకవర్గంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారు. ఈ సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ తదితరులున్నారు.






## సకాలంలో విద్యుత్ సరఫరా పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష విద్యుత్ శాఖపై కలెక్టర్ రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సకాలంలో జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా



కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలలో చేపట్టిన విద్యుత్ సరఫరా పనులను 3 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 266 అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేశామని, పెండిరగ్ ఉన్న 47 అంగన్‌వాడి కేంద్రాల పనులు 3 రోజులలో పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న మరో 26 అంగన్‌వాడి కేంద్రాలకు ప్రత్యేకంగా లైన్ వేసి విద్యుత్ సరఫరా కల్పించాలని, ఈ పనులను వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలోని చందంపల్లి, రాంపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులు వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ పెద్దపల్లి మాధవరావు, మంథని డిఈ ప్రభాకర్, పెద్దపల్లి డిఈ తిరుపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి పై అవగాహన

కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో గురువారం కుష్టి వ్యాధి పై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సందర్భంగా కుష్టి వ్యాధి పై విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏఎన్ఎం సరోజన, ఆశా కార్యకర్త శారద విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమంలో సరోజినీ నాయుడు పాత్ర కీలకం

..ట్రస్మా ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్



**చొప్పదండి ప్రభాతవార్త** స్వాతంత్ర ఉద్యమంలో సరోజిని నాయుడు పాత్ర క్రియాశీలకంగా నిలిచిందని చెప్పానని మండల తస్మా ప్రధాన కార్యదర్శి వినదరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారుసంఘసంస్కర్త, కవయిత్రి స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు అందించిన సేవలు స్లాగనీయమన్నారు ఆమె జన్మదినం సందర్భంగా "జాతీయ మహిళా దినోత్సవం ను నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ సందర్భంగాఇంగ్లీష్ దినోత్సవాన్ని' 'కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పా ండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, సరోజినీ నాయుడు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. సరోజినీ నాయుడు మహిళా సాధికారత కోసం కృషి చేశారని అన్నారు. సరోజినీ నాయుడు మంచి రాజకీయవేత్త, స్వాతంత్ర సమర యోధురాలు, కవి, వక్త మరియు మంచి పరిపాలన దక్షత గల స్త్రీ అని అన్నారు. కవిద్యార్థులు సరోజినీ నాయుడును ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు, ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

..ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

..జాబ్ క్యాలెండర్ రూపొందించిన సీఎం

..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**రామడుగు ప్రభాతవార్త** పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ మేరకు రామడుగు మండలంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి వరంగల్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలతో మాట్లాడారు పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలో అత్యధిక మెజార్టీని చూపెట్టాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారని అన్నారు ప్రతి నిరుద్యోగి ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విద్యావేత్త అయిన నరేందర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని పట్టభద్రుడు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు జవాజి హరీష్ అధ్యక్షతన నిర్వహించగా పలువురు పాల్గొన్నారు

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త



పట్టణంలోని హరికిషన్ ఉప్పునపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంగ్లభాష దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యు.జలపతి మాటాడుతూ విద్యార్థులందరూ ఆంగ్ల భాష లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తద్వారా ప్రపంచంలో విద్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయులు కే శారద, బి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వ హించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు ఆర్నకొండలో పాఠశాల ఉపాధ్యాయులు కాని గంటి రాజమౌళి హరిత శ్రీకాంత్ ప్రార్థన అనిత లక్ష్మి కిషన్ మీనాక్షి విజయలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

**గంగాధర.. ప్రభాత వార్త** ..ట్యూటర్ స్థాయి నుండి విద్యాసంస్థలు ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉంది ..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గంగాధర మండలం మంగపేట గ్రామపంచాయతీ పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు సమావేశంలో భాగంగా కురిక్యాల నుండి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులు వందలాదిగా బైకు ర్యాలీలో పాల్గొన్నారు అనంతరం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానమని, రాజకీయ కురువృద్ధుడు, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న జీవన్ రెడ్డిని గెలిపించిన విధంగానే పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో పట్టభద్రులు నిరుద్యోగులు, ఉద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. పోటీ పరీక్షలను నిర్వహించిన క్రమంలో పేపర్ను లీక్ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, పాన్ షాపులు, జిరాక్స్ సెంటర్లలో పోటీ పరీక్షల పేపర్లు అమ్మిన చరిత్ర బిఆర్ఎస్ పాలనలో జరిగిందని గుర్తు చేశారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలను మొదలుకొని స్థానిక సంస్థల ఎన్నికల వరకు రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే కానీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, పుల్కం నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, తోట సంధ్యా కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య, పడ్నాల రాజన్న, చక్రపాణి,అట్ల శేఖర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మల్లేశం చందు, మధు, శంకరయ్య, మ్యాక వినోద్,తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## మృతుని కుటుంబానికి చేయూత

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని కాట్నుపల్లి గ్రామ అనుబంధ గ్రామమైన మల్లన్న పల్లి కిచెందిన బండారి శ్రీనివాస్ తండ్రి బండారి క్రిష్టయ్య ప్రమాదవశాత్తు మరణించారు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఇప్పశ్రీనివాస్ రెడ్డిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## జె ఈ ఈ మెయిన్స్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థి

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి జేఈఈ మెయిన్స్ పేపర్ వన్ లో తమ సత్తా చాటి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కీర్తి కెరటాన్ని ఎగరవేశారు ఈ మేరకు ఇటీవల ప్రకటించిన జీ ఈ ఈ మెయిన్స్ పేపర్.1 ఫలితాలలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కి చెందిన కట్ల హర్షిత కు కళాశాల మేనేజ్ మెంట్ సన్మానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకట రమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్ , అధ్యాపక బృందం స్వప్న ,జగన్,రాజేశం,మోనిక,కృపాకర్, రేఖ, అనూష, సతీష్ తదితరులుపాల్గొన్నారు.

## గుంటి స్వరూపకు ఘన సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూపలు ఘనంగా సన్మానించారు ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యం లో గుంటి స్వరూపను ఘనంగా సన్మానించారు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సన్మానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్ సత్తు శ్రీనివాస్ కడారి శంకర్ కునమల రాజశేఖర్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు



# చట్టబద్దంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి

ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్



**వేములవాడ రూరల్ ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ కుల సర్వే నివేదికలో గత ప్రభుత్వ హయంలో జరిపిన సర్వేలో కంటే , ప్రస్తుత సర్వేలో బీసీ జనాభ సుమారు 5 శాతం తగ్గడంతో ఇట్టి సర్వే తప్పుల తడకగా ఉందని ,సర్వే పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేదని కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిక సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు గురువారం ఆయన వేములవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని బీసీ కుల సంఘాలు, మేధావులు, నిపుణులు వ్యతిరేకించడం తో,సర్వే అస మగ్రంగా జరిగిందని, సర్వేలో చాలా కుటుంబాలు తప్పిపోయాయన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి, జరిగిన తప్పులను సరి చేయుటకు గాను ఈనెల 16 నుండి 28 వరకు సమగ్ర కుటుంబ కులగణన సర్వేను మరొకసారి సర్వే నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నమని అన్నారు. మళ్లీ చేపట్టనున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో డోర్ లాక్ వలన,వలస వెళ్లడం వలన, సర్వే సమయంలో ఇతరత్రా పనుల వలన కొందరు ఇంటి వద్ద లేకపోవడం,కొందరు వివరాలు తెలవక నిరాకరించడం వలన తప్పిపోయిన వారి వివరాలతో పాటుగా కిరాయి ఇండ్లలో ఉన్న వారి వివరాలు,రోడ్డు పక్కన గుడిసెలో నివాసం ఉన్న వారి వివరాలు, సంచార జాతుల కులాల వారి వివరాలను తప్పని సరిగా నమోదు అయ్యే విధంగా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారుగత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన మాటలను సంపూర్ణంగా నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు

## వ్యాధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

/డాక్టర్ శ్రీనివాస్



**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఏ ఆధ్వర్యంలో వేములవాడ గౌతమ్ మోడల్ స్కూల్ లో ప్రపంచ అనీమియా అవగాహన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు నాగమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ శరీరంలో హిమోగ్లోబిన్ లోపం వల్ల అనిమీయ వస్తుందని ప్రతి ఒక్కరూ సరియైన ఆహారాన్ని పోషక విలువలతో తీసుకుంటే అనీమియా లోపాన్ని జయించవచ్చునని అన్నారు. విద్యార్థులు వ్యాధులపై ముందస్తుగా అవగాహన కలిగి ఉండడం వల్ల వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ ఉపాధ్యక్షులు చికోటి సంతోష్ కుమార్, డాక్టర్ ఎన్ పద్మలత డాక్టర్ శోభారాణి, పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్ లో వేములవాడ ఎంజేపీ విద్యార్థి ప్రతిభ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



బుధవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో వేములవాడ మహాత్మ జ్యోతిభా పూలే కళాశాలకు చెందిన బచ్చపల్లి శివ అర్హత సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజయ్య మరియు ఉపాధ్యాయ బృందం ఆ విద్యార్థిని అభినందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కష్టంతో కాదు ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చుని తమ పాఠశాల విద్యార్థులు నిరూపించారని పేర్కొన్నారు.

## అగ్గి తెగులు పై, రైతులు ఆందోళన చెందవద్దు

వేములవాడ వ్యవసాయ అధికారి వినీత

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త** వరికి అగ్గి తెగులు వ్యాప్తి పట్ల రైతులు ఆందోళన చెందవద్దని వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి ఏవో వినీత అన్నారు. మర్రిపల్లి క్లస్టర్ లో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వాతవరణ ప్రభావంతో వరిలో అగ్గి తెగులు సోకుతుందని, వరి ఆకుల మీద వెన్ను మెడ భాగాల మీద గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయని తెలిపారు. తెగులు నివారణకు ట్రైసైక్లోజోన్ పిచకారి చేయాలనీ సూచించారు. రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. చెక్కపల్లి, నూకలమర్రి గ్రామాల్లో ఈ తెగులు ఎక్కువగా గుర్తించామన్నారు..

## దాతల సహకారంతో పేద ఆర్యవైశ్య జంటకు వివాహం

వేములవాడ రూరల్ ప్రభాత వార్తా



రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బుస్స దశరథం ఆధ్వర్యంలో వేములవాడ వాసవి నిత్యాన్న దాన సత్రంలో దాతల సహకారంతో పేద ఆర్యవైశ్య జంటకు వివాహ మహోత్సవన్నీ ఘనంగా నిర్వహించారు. వధువుకు మంగళసూత్రం నుంచి పట్టువస్త్రాలు దాకా దాతల సహకారంతో సమకూర్చి ఆ జంటకు వివాహాన్ని జరిపించారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజన్న కిట్టి పార్టీ సభ్యులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్షులు బుస్సా శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు నూతన వధూవరులపై ఉండి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.

## వైభవంగా మహాలింగార్చ శివనామ స్మరణతో పులకరించిన చందుర్తి

చందుర్తి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో మహా లింగార్చన కార్యక్రమం గురువారం రాత్రి వైభవంగా జరిగింది, శివ స్వాముల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మహాలక్ష్మి ఆలయ సమీపంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, శివ స్వాములు భాస్కర్, పిట్టల బాబు, సతీష్ రావు, దారం చంద్రం, లింగాల తిరుమల్ తదితరుల ఆధ్వర్యంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు నాయకులు పులి సత్యం గౌడ్, కత్తి తిరుపతి గౌడ్ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు మహాలింగార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# వేములవాడ వార్త

## సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

చందుర్తి,ఫిబ్రవరి 13: ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో గురువారం సరోజినీ నాయుడు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంతో పాటు తొలి మహిళా గవర్నర్ గా,కవయిత్రిగా సరోజినీ నాయుడు సేవలను కొనియాడారు.అనేక రచనలను అందించిన సరోజినీ నాయుడుని భారత కోకిల నైటింగేల్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందా రన్నారు. నేటి తరం మహిళలకు సరోజిని నాయుడు సేవలు స్ఫూర్తి దాయకమన్నారు,ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, మేకలపద్మ,నాగమణి,చింతల హరిప్రియా,యాసనవ్వ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

చందుర్తి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



2 వ సాధారణ ఎన్నికలకు సంబందించిన పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ లిస్ట్ ప్రచురించిన సందర్భంగా అభ్యంతరాలపై చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఎంపీడీవో ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈనెల 14 తేదీలోపు అభ్యంతరాలు తెలుపాలని, 15వ తేదీ వరకు పోలింగ్ స్టేషన్ లో తుది డ్రాఫ్ట్ లిస్టు ప్రచురించడం జరుగుతుంది ఎంపీడీవో తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ సురేందర్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకేలే విజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం చంద్రం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల కమలాకర్ తదితరు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత



**ముత్తారం, ప్రభాతవార్త.** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని ఆదవాలపల్లి గ్రామానికి చెందిన అజ్మీర సంతోష్ తన ద్విచక్ర వాహనంపై 10 లీటర్ల గుడుంబాను తరలిస్తున్నట్లు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న గుడుంబాతోపాటు బైక్‌ను సీజ్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఓ పంక్షన్ హాల్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిందని అన్నాఉ. ఏడాది కాలంలోనే డీఎస్సీని నిర్వహించామని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీ ఫైనల్‌గా భావించి, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ఫైనల్‌గా భావించాలని అన్నారు. గ్రామాల్లో పట్టభద్రులను ప్రసన్నం చేసుకొని ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సునాయాసం అవుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు స్పెషల్ డెవలప్‌మెంట్ కింద పది కోట్లు ఇస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పని చేసిన వ్యక్తులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బట్టి పరిపాలన కొనసాగుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రతి రోజూ 18 గంటలు కష్ట పడి పని చేస్తున్నారని పేర్కొన్నారు. వాగులు, వంకలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా నిజమైన రైతులకు నిన్నటి వరకే మూడు



ఎకరాల వరకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలోని అన్ని ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపునకు ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటాపురం హైస్కూల్ ప్రగతికి బాటలు

**విద్యాలో మండల టాఫర్లుగా రాణించె,**

**క్రీడల్లో రాష్టస్థాయికి ఎదిగెను**

**మాజిసర్పంచు పులినర్సయ కృషి, అమెరికా రవి చేయుత.**

**తాడ్వాయి ప్రభాతవార్త (13జనవరి)** మారుమూల గ్రామంలో హైస్కూల్ ఉన్నప్పుటికి విద్యార్థులు ఎందులోను తీసిపోకుండా ముందలో రాణిసున్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురం హైస్కూల్ అంటె ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలియని వారండరు. అంతసేరు కలిగిన ప్రభుత్వ హైస్కూల్ నడుస్తుంది. మట్టిలో మాణిఖ్యాలుగ విద్యార్థులు ఎదుగుతున్నారు. ప్రతిభగల విద్యార్థులు ఉన్నప్పుటికి చేయుత ఇచ్చేవాళ్లలేక పైకిఎదగ లేకపోతున్నారు. ఈవిషయాన్ని పెద్దపులి నర్సయ అమెరికా రవితో చెప్పగా అతను స్పందించెను. హైస్కూల్ విద్యార్థులకు మొదటగా ల్యాబ్ ట్యాప్ లను ఉచితంగా పంపిణిచేసెను. ఆతర్వాత క్రీడాసామాగ్రిని, ఇచ్చెను. ఇప్పుడేమె విద్యాబోదన సామాగ్రిని ఉచితంగా పంపిని చేశారు. హెడ్మాస్టర్ నుర్వహన ఎంతొ కృసిచేసి హైస్కూల్ ని అభివృద్ధి పథంలొ నడిపిస్తున్నారు.



ఉపాద్యాయులు కృషి మరువ లేనిదని,అంటున్నారు. చిన్నపులి రవి కూడ పుట్టిపెరిగి చదువుకున్న పాఠశాలకు ఎంతొ అభివృద్దిచేయాలని అమెరికా రవి నిశ్చయించారు. ఈక్రమంలొ కాటాపురం హైస్కూల్ ను విద్యాభివృద్ధి, క్రీడల్లో ప్రగతిబాటలు వేయాలని ముందడుకు వేశారు. దీంతొ హైస్కూల్ కుచేయుత అందించడం ప్రారంభించారు. ఈకారమంలొ హైస్కూల్ ప్రగతి బాటలొకి వచ్చినట్లె అంటున్నారు. జిల్లాలొనె టాఫ్ గా ఎదిగి పేరుకీర్తులు రావాలని తల్లిదండ్లు కోరుతున్నారు. అమెరికా రవి పేరుకీర్తులు నిలబెట్టాలని ఆకాంక్షిద్దాం.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**అక్రమంగా లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత**

**సుమారుగా 6,12,000 రూపాయల విలువ**

**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**



**గోవిందరావుపేట ప్రభాత వార్త** అక్రమంగా లారీలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని గురువారం నాడు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు పసర ఎస్సై అచ్చు కమలాకర్ తెలిపారు. గోవిందరావుపేట మండలం పసర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మెద్దుల గూడెం గ్రామం గుండ్ల వాగు సమీపంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో గుండాల నుండి మెద్దులగూడెం వైపు, వస్తున్న 14 టైర్ల లారీని పోలీసుల సిబ్బందితో కలిసి గోధుమ రంగు బస్తాలతో నిండి ఉండగా అన్మాస్పదంగా కనిపించడంతో వెంటనే లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని వివరాలు అడిగి తెలుసుకోగా పేరు ఆలూరు శ్రీనివాస్ సన్నాఫ్ లక్ష్మీనారాయణ ఆర్వో జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అని వివరాలు తెలిపారని స్థానిక ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా లారీలో 300 క్వింటాళ్ల 60 కేజీల పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నామని సుమారుగా 6 లక్షల 12 వేల రూపాయలు విలువ చేస్తుందని డ్రైవర్ అన్నారని ఎస్సై అన్నారు. రేషన్ బియ్యం పట్టుకున్నామని ఆయన తెలిపారు. ( ఏపీ 24 టి సి 1619) లారీని పసర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లారీలో ఉన్న పీడీఎస్ బియ్యం ఎవరివి అని అడగగా అతని, పేరు నర్రా పెద్దలు, సన్నాఫ్ ముత్తయ్య, ఆర్ఓ, మంగళ గూడెం,ఖమ్మం జిల్లా అని డ్రైవర్ సమాచారం ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. ఖమ్మం జిల్లా మహబూబాద్ జిల్లా ల చుట్టుపక్కల గ్రామాల నుంచి పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు కొని మహారాష్ట్రలోని నాగపూర్ లో ఎక్కువ ధరకు అమ్ముతున్నామని నర్రా పెద్దలు విచారణలో తెలిపారని అన్నారు. వెంటనే వాటిని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అచ్చు కమలాకర్ తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ళు పంపిణీ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:




ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు రోటరీ క్లబ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి లక్ష్మణ్ బాబు చేతుల మీదుగా విద్యార్థులు కట్ల భార్గవి ,ఎర్రల అలేఖ్య, కొమరె శెట్టి పూర్ణ సాయి, ఎండి సుహాన, రామదాసు నాగలక్ష్మి, లొట్టపెటల జ్ఞానలహరి ,పేద విద్యారు ్థలకు గురువారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ స్కూలుకు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడానికి విద్యార్థులకు ఇబ్బందిగా ఉండడం గుర్తించి విద్యార్థులు సైకిళ్లపై స్కూలుకు వెళ్లి మంచిగా చదువుకోవాలానే దేశంతో వారికి ఉచితంగా సైకిల్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు త్వరలోనే క్లబ్ ఆధ్వర్యంలో మరి కొంతమంది పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్ కాకులమర్రి ప్రదీప్ రావు ,గడదాసు సునీల్ కుమార్ ,తాడూరి రఘు,కుమ్మరి చంద్రబాబు,జాడి బోజరావు,కావిరి చిన్నికృష్ణ, గండేపెల్లి నర్సయ్య, కన్నెబోయిన రాజు యాదవ్,చిప్ప నాగరాజు, దేపాక శ్రీరాముల

## ఇసుక లారీ బోల్తా

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి రంగయ్యపల్లి సమీపంలో ఇసుక లారీ గురువారం బోల్తా పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల బ్లాక్ 1 ఇసుక క్వారీ పరిధి జిల్లల్లపల్లి గ్రామం వద్ద ఉన్న ఇసుక రీచ్ నుంచి టిజి 01 టి 1278 నెంబర్ లారీ ఇసుక లోడ్‌తో చేసుకొని వెళ్తుండగా, రంగయ్యపల్లి సమీపంలో ఒక్కసారి అదుపు తప్పి ఒకవైపు కింద పడిపోయింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. అసలే ఈ మార్గం ఇరుకుగా ఉండటం, ఇదే మార్గం గుండా రైతులు, ఎద్దుల బండ్లు, కూలీల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. అయితే నిత్యం వందలాది లారీలను ఇసుక లోడ్‌తో నడిపిస్తుండటంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు.

## రంగ రాజన్‌పై దాడిని ఖండించిన ఆలయ అర్చకులు, ఉద్యోగులు

వేములవాడ, ప్రభాతవార్త.



చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగ రాజన్‌పై దాడిని ఆలయ అర్చకులు, ఉద్యోగులు గురువారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఉద్యోగులు మాట్లాడుతూ అర్చకులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. అర్చకునిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీధర్, అర్చక స్వాములు, ఆలయ ఏఈఓ శ్రావణ్, పర్యవేక్షకులు నరసయ్య తదితరులున్నారు.

## కొనరావుపేట పిహెచ్‌సిలో వసతులు కల్పించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వావి విమలక్క




**కొనరావుపేట, ప్రభాతవార్త.** కొనరావుపేట పిహెచ్‌సిలో వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వావి విమలక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిహెచ్‌సిలో సరిపడా వైద్య సిబ్బంది లేరని, పిహెచ్‌సికి ప్రహారీ లేక పశువులు పిహెచ్‌సి ఆవరణలో తిరగడం కారణంగా రోగులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా టాయిలెట్స్ సరిగ్గా లేవని, పిహెచ్‌సి సెంటర్ కిందకు కుంగిపోయే పరిస్థితి నెలకొందని, అయినప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. పిహెచ్‌సిలో ఒక లేడీ డాక్టర్ లేరని, మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే సమస్యలపై స్పందించి పరిష్కరించాలని అన్నారు.

## డిగ్రీ బ్యాక్ లాగ్ విద్యార్థులకు చివరి అవకాశం

**నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని సంవత్సర ప్రాతిపదికన అభ్యసించి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు చివరి అవకాశం గా గతంలో ప్రకటించిన తేదీలలో స్వల్ప మార్పులు చేస్తూ ఫిబ్రవరి 28 వరకు ఫీజు గడువు పొడిగించినట్లు సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు. 2011-12 ఇతిహాసం నుండి బిఏ బీకాం, బీఎస్సీ డిగ్రీలు అభ్యసించి ఫెయిల్ అయిన వారు చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. డిగ్రీ 3+2 విద్యా సంవత్సరం అనంతరం కేవలం రెండేళ్ల కాలవ్యవధిలో పూర్తి చేయాల్సి ఉండగా వివిధ కారణాలతో ఫెయిల్ అయిన వారికి చివరి అవకాశం గా విశ్వవిద్యాలయం కల్పిస్తున్నట్లు ,విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని 28 ఫిబ్రవరిలోగా పరీక్ష ఫీజులు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని తెలిపారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

పెగడపల్లి, ప్రభాతవార్త

స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ భాగంగా గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలో 13 ఎంపీటీసీ స్థానాలకు 68 పోలింగ్ స్టేషన్ యొక్క ముసాయిదా తుది జాబితా ప్రతిని ప్రదర్శించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ విజయభాస్కర్ , బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి , నాయకులు అన్నెమల్ల కాంతయ్య, సిపిఐ మండల అధ్యక్షులు ఐరుగురాల భూమేశ్వర్ , బిజెపి పార్టీ మండల నాయకులు గంగుల కొమురెల్లి , బాబు,బి ఎస్ పి పార్టీ మండల స్థాయి నాయకులు ఎన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మారం మండలం మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిక్షయ్ శిబిర్ ప్రారంభం

ధర్మారం ప్రభాతవార్త



ధర్మారం మండలం ధర్మపురి మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు టీబీ నిక్షయ్ శివిఆర్ కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండలం మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ ఈరోజు నుండి తేదీ 27.2.2025 వరకు ఉదయం ఒక గ్రామము సాయంత్రం ఒక గ్రామంలో టీబీ లక్షణాలున్న అనుమానితులను గుర్తించి వారి తెమడ పరీక్ష కోసం సిబి ఎన్ఏఏటి పరీక్షలకు పెద్ద పల్లి కి పంపించడం జరుగుతుంది. పరీక్షలు టీవీ నెగిటివ్ వచ్చిన వారిని సత్వర చికిత్స అందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు. అలాగే స్ఫుటం పరీక్షలో నెగిటివ్ వచ్చిన వ్యాధి లక్షణాలున్న వారిని ఎక్స్రే కోసం పంపించి, దాని ద్వారా వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుంది, మొదటి రోజున మేడారం, మరియు సాయంపేట, గ్రామంలో పరీక్షలు సేకరించినారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు, ఈ కార్యక్రమంలో ఎస్. టి. ఎస్.తిరుపతి, హెచ్. ఈ. ఓ. నరసింహారెడ్డి, పి హెచ్ ఎన్ విజయ లలిత, హెల్త్ అసిస్టెంట్ దామోదర్, ఏఎన్ఎం మృనాలి ని మరియు ఆశాలు పాల్గొన్నారు.

## ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ లు పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త

మండలం ధర్మపురి,గురువారం రోజున ధర్మారం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ధర్మారంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మోటివేషన్ . పెరిమిటీ జ్ఞానం క్లాస్ . జ్ఞానం గురుజి . దిలేశ్వర్ రెడ్డి చే నిర్వహించనైనది. . దాంతో 41 మంది టెన్త్ క్లాస్ విద్యార్థి నీ విద్యార్థి లకు ఎగ్జామ్ ప్యాడ్ పెన్ను బహుకరించడం జరిగింది లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా . ధర్మారం ఎంఈఓ ప్రభాకర్ . క్లబ్ ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టి. లయన్ రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ లయన్ డాక్టర్ కామిని శ్రీనివాస్. కార్యదర్శి లయన్ ఎండి ముజాహిద్ ట్రెజరర్ లయన్ కట్ట రమేష్ . మరియు లయన్ క్లబ్ సభ్యులు మిట్టపల్లి చంద్రకాంత్ రెడ్డి ...... లయన్ . విట్ట రవి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి. ఇంచార్జ్ ఆర్ అరుణ మేడం అంజయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు నిర్వహించినారు.విద్యార్థుల్లో పరీక్షల భయమును దూరం చేయడానికి, ఒత్తిడిని తగ్గించడానికి,మంచి మార్కులు వచ్చిన వారికి ధర్మారం లైన్స్ క్లబ్ వారిచే ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు రవీందర్ శెట్టి అన్నారు. అలాగే ఇదే స్కూల్లో 9వ తరగతి విద్యార్థిని ఒకరు డయాబెటిక్తో బాధపడుతుంటే క్లబ్ తరపున మెడిసిన్ ఖర్చు కోసం కొన్ని నగదు ఇవ్వడం జరిగింది . విద్యార్థిని విద్యార్థులకు మంచి మార్కులు తెచ్చుకోవడానికి,అనేక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. పౌష్టికాహారం భుజించాలని పిక్చర్ ఇమేజినేషన్ చేసుకోవాలని ప్రతిదాన్ని పునర్చరణ నిర్వహించుకోవాలని,.. బట్టి పద్ధతి కాకుండా అర్థం చేసుకుని చదవాలని వారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ . సభ్యులు తదితరులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్, మాట్లాడుతూ ఉదయం నిద్ర లేవాలని, ఆకుకూరలు కూరగాయలు తినాలని ఏడు గంటలు నిద్రించాలని, మానసిక ఆందోళన తగ్గించాలని ,తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సలహాలను స్వీకరించాలని, విద్యార్థులకు సూచించారు.

## విద్యా రంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న ఇప్పటికీ విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం ఏంటని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి అన్నారు. బిఆర్ఎస్వి మండల శాఖ అధ్యక్షులు అవారి చందు ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని గురుకుల విద్యాలయాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే గురుకులాలను గాడిలో పెట్టకపోవడం లో అంతర్యం ఏమిటని అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో ధర్మపురి నియోజకవర్గానికి వ్యవసాయ కళాశాల మంజూరు చేపించారని అట్టి కాలేజీకి మార్చి 2023లో శంకుస్థాపన సైతం చేశారని వెలగటూరు మండలంలోని స్తంభంపల్లి శివారులో 40 ఎకరాల స్థలం కూడా కేటాయించారన్నారు అట్టి కాలేజిని జగిత్యాలకు తరలించారని అలాగే ధర్మపురి నియోజకవర్గంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాల ను సైతం ఇతర ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నిస్తున్నారని ధర్మపురికి మంజూరైన వ్యవసాయ కళాశాల, నవోదయ పాఠశాలలో తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఏం చేస్తున్నారని అన్నారు వ్యవసాయ కళాశాల, నవోదయ పాఠశాల తరలి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని తిరిగి ధర్మపురి నియోజకవర్గంలోనే ఏర్పాటు చేసేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,బి ఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అవారి చందు,చెందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, తీళీళీ పార్టీ సీనియర్ నాయకులు కనుకుంట్ల లింగారెడ్డి, దావుల రాకేష్ ,తీళీళీ కార్మిక విభాగం మండల అధ్యక్షులు సామల వీరస్వామి,బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## ఘనంగా ముత్యాలపోచమ్మ నల్ల పోచమ్మల జాతర రథోత్సవం

బుగ్గారం ప్రభాతవార్త 13 ఫిబ్రవరి



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మల జాతర రథోత్సవ వేడుకలు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. చప్పుళ్లతో ఊరేగింపుగా అమ్మవార్లను ఎదుర్కొన్నారు. రంగురంగుల పువ్వులతో బంతిపూల హారలతో అలంకరించిన రథముపై ఊరేగింపుగా దావత్లోళ్ల నృత్యలు శివశక్తుల ఆనందల నాట్యాతో భక్తులకు కనువిందు చేసాయి. అనంతరం భక్తులు రథంను ఆలయం చుట్టూ మూడు సార్లు ప్రదక్షణ చేయించారు భక్తులచేత రథోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం నుండే అన్నదాన ప్రసాదం అందించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి వీక్షణలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్ యూత్ అధ్యక్షుడు సిగిరి అంజిత్ కుమార్ , ఆలయకమిటీ చైర్మన్ మసర్తి నర్సయ్య, ఉపాధ్యక్షులు పరమల శ్రీనివాస్, కొనదికారి కాశెట్టి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## కనుల పండువుగా "శ్రీ వెంకటేశ్వర స్వామి" రథోత్సవం



వెల్గటూర్,ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామ శివారులో గల కొండపై స్వయంభుగా వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవ కార్యక్రమం గురువారం కనుల పండువుగా జరిగింది. ఈ సందర్భంగా కొండ పై గల ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి,అలివేలు మంగ, పద్మావతిల ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన సేవ పై ఉంచి గంగపుత్రులు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొండ కింద వివిధ పూలతో అందంగా అలంకరించిన రథంపై ఉంచి భక్త జనులు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి స్తంభంపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేళల్లో భక్తులు తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టి, పట్టె నమాల్, కోర మిసాల్ సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.

## ఎండపల్లి మండల అభివృద్ధి అధికారి గా నరేష్

ఎండపల్లి ప్రభాతవార్త



మండల ఇన్చార్జి అభివృద్ధి అధికారిగా ధర్మపురి మండల పం చాయతీ అధికారి (ఎంపిఓ) గా విధులు నిర్వహిస్తున్న ఉప్పర పెల్లి నరేష్ గురువారం రోజున మండల కార్యాలయంలో ఎండపల్లి మండల ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించారు, కాగా ఇటీవల ఎండపల్లి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన జక్కుల శ్రీనివాస్ సెలవు పై వెళ్లడంతో, అదనపు బాధ్యతలు స్వీకరించారు, కాగా ఇన్చార్జి ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించడం పట్ల నరేష్ సంతోషం వ్యక్తం చేశారు,స్థానికులు, నాయకులు అధికారులు , స్వాగతం పలికారు,

## నూతన ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభం



పెగడపల్లి, ప్రభాతవార్త

రానున్న వేసవికి పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని పెగడపల్లి సెక్షన్ లో గల నామాపూర్, మ్యాక వెంకయ్య పల్లి, రాజారాంపల్లి, ఎల్లాపూర్, ల్యాగలమర్రి గ్రామాలలో అధిక లోడును అధిగమించేందుకు నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్లను గురువారం ఏడి వరుణ్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఈ వెంకట్ రెడ్డి, లైన్మెన్ శేఖర్ రెడ్డి, శంకర్, అసిస్టెంట్ లైన్మెన్ ఆనంద్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రాన్ని.. ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రజా ఆరోగ్య డైరెక్టర్.. రవీంద్ర నాయక్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
కరీంనగర్ కొత్త జిల్లా పరిధిలోని ఆరోగ్య కేంద్రాలు మరికొన్ని ఉప కేంద్రాల పనితీరుపై రాష్ట్ర ఆరోగ్య శాఖకు అందిన ఫిర్యాదుల మేరకు, గురువారం రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీం ద్రనాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, జమ్మికుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వావిలాల పరిధిలోని జమ్మికుంట -2 ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల పట్ల వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది చేస్తున్న పనులను నిశితంగా తనిఖీ చేసారు. ఈ సబ్ సెంటర్ పరిధిలో ముఖ్యంగా గర్భిణీలకు, చిన్న పిల్లలకు, మహిళలకు అందుతున్న వైద్య సేవలు వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును రాష్ట్ర డైరెక్టర్ వెంకటరమణ వైద్యులను పలు ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని రికార్డులను సుమారు గంటపాటు నిశితంగా పరిశీలించారు. సర్కారు దవాఖానకు ఆరోగ్య సేవల కోసం వచ్చే ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆయన ఆదేశించారు. వారికి పలు సూచనలు, సలహాలు చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వైద్య కార్యక్రమాలను అసుపత్రికి వచ్చే ప్రజలకు వివరించాలని, వాటి గురించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలని డైరెక్టర్ రవీంద్ర నాయక్ ఆధేశించారు. ఆసుపత్రి పనితీరుపై, సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజల నుండి ఫిర్యాదు వస్తే సహించేదిలేదని ప్రజల చేత మనమందిస్తున్న సేవలు కొనియాడే విధంగా శ్రమించాలని ఆయన సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది వావిలాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, సిహెచ్‌వో శ్యాం, హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డి, రాష్ట్ర సంచాలకులకు పుష్పగుచ్ఛాలు అందచేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అరుణ, ఎఎన్‌ఎంలు రజిత, మంజుల, పలువురు అశ కార్యకర్తలు పాల్గొన్నారు.





## కుష్టును త్వరగా గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు

### కుష్టు వ్యాధి అవగాహనలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి



**ముత్తారం, ప్రభాతవార్త.**
కుష్టు వ్యాధి ఓ సామాన్యమైన అంటువ్యాధని, దీనికి బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చని, ఈ వ్యాధిని ఆదిలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా పూర్తిగా నివారించవచ్చని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా పక్షోత్సవాలను నిర్వహించారు.

ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి గ్రస్తులకు చద్దర్లు, బెడ్ షీట్లు, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ 2027 నాటికి కుష్టు వ్యాధి రహిత భారత దేశంగా ఏర్పరచడం కోసం ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, కుష్టు వ్యాధి నివారణకు ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఇతర ప్రోగ్రామ్‌ల అధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఎంఓలు సువార్త, రమేష్, దేవిసింగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

### గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని అదనంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
మహా శివరాత్రి జాతర సందర్భంగా ప్రధాన ఆలయ ప్రాంగణంలో, పార్కింగ్ ప్రదేశాల్లో, ఆలయంలోకి వచ్చి వెళ్లే దారులు, క్యూ లైన్లలో, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, ఆలయ ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను పోలీస్, ఆలయ అధికారులతో కలసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా జాతర ఏర్పాట్లను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారి వాహనాల పార్కింగ్ నిమిత్తం గత సంవత్సరం కంటే ఎక్కువ పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ప్రదేశాల్లో విధులలో ఉన్న సిబ్బందికి టెంట్ మంచి నీటి సదుపాయలు కలిగించాలని అన్నారు. పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్ల వద్ద సూచిక బోర్డ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రధాన ఆలయంతో పాటుగా అనుబంధ దేవాలయాల వద్ద, పార్కింగ్ ప్రదేశాల వద్ద, శివార్చన ప్రదేశంలో, ట్రాఫిక్ జంక్షన్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సిఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ ఈఓ వినోద్, ఆలయ ఈఈ రాజేష్, డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ రామ్ కిషన్ రావు, ఎస్ఐ లు ప్రేమానందం, రాజు, సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





## శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు సంపూర్ణ రక్షణ చర్యలు

### ఆలయ ఈవో వినోద్ రెడ్డితో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, ప్రభాతవార్త.**
ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు సంపూర్ణ రక్షణ చర్యలు అందిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జాతర జరిగే అన్ని ప్రాంతాలను ఆలయ ఈవో వినోద్ రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాతరను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. ఈసారి జాతరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా డైవర్షన్ల వద్ద బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళీకృష్ణ, పట్టణ సిఐ వీర ప్రసాద్, రూరల్ సిఐ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆలయ ఇంజనీర్లు, ఎఈవోలు, పర్యవేక్షకులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**ధర్మపురి, ప్రభాతవార్త :**
ధర్మపురి క్షేత్రంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చ్ 10 నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి స్థానిక టీటీడీ కళ్యాణ మంటపంలో గురువారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పారిశుద్యం పై ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద భద్రత ఏర్పాట్ల విషయంలో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, గజ ఈత గాళ్లను నియమించి, షిఫ్ట్ వైజ్ గా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రస్తుతం నడుస్తున్న ఆర్ టి సి బస్సులతోపాటు అదనంగా జగిత్యాల ,కరీంనగర్ నుండి ధర్మపురికి బస్సులు నడిచేలా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్షేత్రంలో పలుచోట్ల వైద్య శిబిరాలను నిర్వహించాలని, అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి దొంగతనాలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని మానిటరింగ్ చేయాలని అధికాలను ఆదేశించారు. మంచినీటి సమస్య తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుండి ముగిసే వరకు భక్తుల సౌకర్యం కోసం తగిన ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవిచందర్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, తాహసిల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

